

ఉక్కు.. మా హక్కు వివరాలు 6లో

మత్తు వ్యాపారంలో మైదుకూరు వాసి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : మైదుకూరుకు చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్‌లో మత్తుమందు కేసులో పోలీసులకు దొరికిపోయాడు. అతను నైజీరియన్ల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి ప్రముఖులకు విక్రయించేవాడని తెలిసింది. ఇటీవల ఆబ్కారీ ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టరు డ్రగ్స్‌పై చేస్తున్న దర్యాప్తులో ఇదొక కీలక అంశంగా మారనున్నది. ప్రస్తుతం అతన్ని పోలీసులు విచారిస్తున్నారు. ఎప్పటి నుంచి వ్యాపారం - మిగతా 7లో

స్వగృహ.. సమస్తం నిస్పృహ!

- జిల్లాలో రాజీవ్ స్వగృహ లబ్ధిదారులకు కన్నీటి కష్టాలు
- దశాబ్దం గడుస్తున్నా అసంపూర్తిగా నిర్మాణాలు
- రాయచోటి, రాజంపేట, కడపలో దారుణం
- పగుళ్లు.. ఉరుపులు.. కుప్పకూలే పరిస్థితులు

ఈనాడు పరిశీలన



రాయచోటిలో అధ్వాన్నంగా ఉన్న ఇళ్లు



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు మధుసూదన్ రెడ్డి. రాయచోటి మండలం లక్కిరెడ్డిపల్లి స్వస్థలం. ఉపాధ్యాయుడైన ఈయన 2007లో రాజీవ్‌స్వగృహ పథకంలో లబ్ధిదారుగా చేరారు. రూ.18.10 లక్షల వ్యయంతో గృహాన్ని నిర్మించాలని సంకల్పించారు. ఆయన రూ. 14.10 లక్షలు ఇప్పటికే చెల్లించారు. బ్యాంకులో రుణం కూడా పొందారు. ఇది జరిగి పదేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఇల్లు పూర్తి కాలేదు. రాజీవ్‌స్వగృహ అధికారులు నిర్మాణం పూర్తిచేసి ఆయనకు అందజేయలేదు. దీంతో మధుసూదన్‌రెడ్డి పాట్లు అన్నీఇన్నీకావు. చెల్లించిన సొమ్ములే కాకుండా మరో రూ.15 లక్షలు అప్పు చేసి మరీ పెట్టుబడి పెట్టి ఇల్లు పూర్తి చేశారు. అరకొర వసతులతో ఉన్న ఆ ఇంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు.

డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటులో భాగంగా తెచ్చిన ఎయిర్‌వాల్వ్ ట్యాంకులు ఇలా తుప్పపడుతున్నాయి..



ఈనాడు, కడప - న్యూస్‌టుడే, రాయచోటి : ఉన్నత ఆశయానికి కాలగ్రహణం పట్టింది.. అందరికీ గృహం అందని కలగా మారింది. కడప జిల్లాలో రాజీవ్ స్వగృహ లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా కనిపిస్తోంది. వారిని కదిలిస్తే కన్నీళ్లు పెట్టుకుంటున్న దుస్థితి క్షేత్రస్థాయిలో అవగతమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో - మిగతా 7లో

పదోన్నతికి రూ.50 వేలివ్వాలా?

క్లర్క్‌కు రూ.5 వేలు.. డిప్యూటీ ఈవోకు రూ.15 వేలు.. ఆపై స్థాయికి రూ.30 వేలట

డీఈవో - ఏపీ టీచర్స్ గిల్డ్ నాయకుల వాగ్వాదం

ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులు త్వరితగతిన చేపట్టాలని అభ్యర్థన

వారంలోపు ప్రక్రియ పూర్తిచేస్తామని డీఈవో హామీ

క్లర్క్‌కు రూ.5 వేలు, డిప్యూటీ ఈవోకు రూ.15 వేలు, ఆపై అధికారికి రూ.30 వేలివ్వాలని చెబుతున్నారు.. మొత్తంగా ఎయిడెడ్ ఉపాధ్యాయులు పదోన్నతి ఫైల్ క్లియరెన్స్ కోసం రూ.50 వేలు చెల్లించాలని చెబుతున్నారు.. నిన్న రాత్రి కడప డిప్యూటీ ఈవో జిలానీబాషా ఆ మేరకు డబ్బులు అడిగారు.. మేం ప్రమాణం చేసి చెబుతున్నాం. డబ్బులు అడగలేదని వారిని ప్రమాణం చేయమనండి. డబ్బులు డిమాండ్ చేస్తూ పదోన్నతులు ఆలస్యం చేస్తున్నారు. అదే ఎయిడెడ్ ఆగమేఘాలపై చర్యలు తీసుకున్నారు. డబ్బులే ఆ పనులను వేగంగా చేయించాయనుకుంటున్నాం. కాదంటారా? నెలలోనే పదవీ విరమణ చెందే ఉపాధ్యాయులున్నారు.ఇప్పటికైనా స్పందించండి.

-డీఈవోతో ఏపీ టీచర్స్ గిల్డ్ నాయకులు

మంచిగా మాట్లాడండి. డబ్బులు ఇస్తేనే పనులు జరుగుతాయని చెబుతున్నారు. అలా జరగవు. ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలకు సంబంధించి కూడా ఆగమేఘాల మీద చర్యలు తీసుకోలేదు. ఆరు నెలలు పరిశీలించి చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం పదోన్నతులకు సంబంధించిన వివరాలు కూడా డిప్యూటీ ఈవోల నుంచి నాకు ఇంకా రాలేదు. డీఈవో పనితో నేను తీరికలేకుండా ఉండటంతో ప్రొద్దుటూరు డిప్యూటీ ఈవోగా అక్కడి ఫైల్స్ ఇంకా పరిశీలన చేయలేదు. క్షుణ్నంగా పరిశీలిస్తాం. వారం రోజులలోపు ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. డిప్యూటీ ఈవో, డీఈవో కార్యాలయం ఉద్యోగుల మీద వస్తున్న ఆరోపణలపై విచారణ చేస్తాం

- శైలజ, జిల్లావిద్యాశాఖాధికారి

కడప విద్య - న్యూస్‌టుడే

ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పదోన్నతులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నాయకులు డీఈవో శైలజను ఆమె ఛాంబరులో కలిసి వినతిపత్రం సమర్పించారు. పదోన్నతుల ఫైల్ కదలాలంటే కార్యాలయంలో ఒక్కో సీటు ఉద్యోగి ఒక్కో ధర చెబుతూ డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందుకు వెళుతుందన్నట్లుగా వ్యవహరిస్తున్నారని - మిగతా 7లో



డీఈవో శైలజ, ఏపీ టీచర్స్‌గిల్డ్ నాయకుల మధ్య వాగ్వాదం

అధికారంలో అసమ్మతి రాగం!

- నిరసనలు, విమర్శలు బద్వేలులో బాహాటం
- మరికొన్ని ప్రాంతాల్లోనూ అంతే.. ప్రగతికి అవరోధం

కడప-ఈనాడు : అధికారంలో అసమ్మతిరాగం వినిపిస్తోంది.. ఒకే మాట.. ఒకే బాటగా సాగాలన్న అధినేత ఆదేశాలు అంతర్గత లుకలుకలతో బేఖాతరవుతున్నాయి. ఊరూరా పుట్టుకొచ్చిన గ్రూపు రాజకీయం, అధికారంలోనే ప్రతిపక్షంగా మారిన నేతలతో కొరవడిన సమన్వయంతో జిల్లాలోని అధికార పార్టీలో పరిస్థితి పట్టుతప్పుతోంది. క్రమేణా సమష్టిస్వరానికి అర్థం మారిపోతోంది. వాడీవేడి విమర్శలు, నిరసనలు బాహాటంగానే సాగడం చర్చకు దారితీస్తోంది. ఇటీవల నారా లోకేష్ పర్యటన సమయంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. ఇది కేవలం మాటలకే పరిమితమవుతోంది. అనేక చోట్ల సమస్య స్పష్టంగా కనిపిస్తోంది. అధికార పక్షంలో రెండు మూడు వర్గాలు ఏర్పాటయ్యాయి. తమవారికంటే.. తమవారికంటూ పథకాల కోసం పోరుతున్నారు. అభివృద్ధి నిధుల వెచ్చింపు వరకు అన్నింటా తమకంటే తమకే అవకాశం ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారు. ఈ సమస్యతో అధికారులు తలపట్టుకుంటున్నారు. తమకు లబ్ధి చేకూర్చలేదన్న సాకు చూపుతూ పాలనా వ్యవస్థనూ ఇబ్బంది - మిగతా 7లో

7వ తేదీ వరకూ గడువు పొడిగింపు

కడప విద్య, న్యూస్‌టుడే : 2017-18 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం డిగ్రీ చేరడానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ అంతర్జాలంలో నమోదు చేసుకున్న దరఖాస్తును, టెన్త్, ఇంటర్మీడియట్, కుల ధ్రువీకరణ పత్రాలతో స్టడీసెంటర్‌లో సంప్రదించి ఏపీ ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించడానికి ఆఖరు తేదీని ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకూ గడువు పొడిగించారని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుబ్బనరసయ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్) ద్వారా సెమిస్టర్ పద్ధతిన మూడేళ్ల డిగ్రీ కోర్సుల్లో 40 పేపర్లు చదివి ఉత్తీర్ణులవ్వాలని తెలిపారు.

పీపుల్స్ పార్లమెంటు

జాతీయ సదస్సుకు అడ్డంకులు

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): కడపలో సెప్టెంబరు 1, 2 తేదీల్లో అవినీతి వ్యతిరేక ప్రజా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన పీపుల్స్ పార్లమెంట్ జాతీయ సదస్సుకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయని ఉద్యమ సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కడప ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల సమస్యలు, పౌర సేవా హక్కు చట్టాలను రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో అమలు చేయాలనే అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహించదలిచామన్నారు. ఈ సదస్సుకు సీనియర్ పార్లమెంటేరియన్లు, పాత్రికేయులు, సామాజికవేత్తలు, ఔత్సాహికులైన యువకులు, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని రాజకీయ పక్షాలకు ఆహ్వానాలను పంపామన్నారు. కానీ ఈ సదస్సుకు ప్రభుత్వం, అధికారుల వైపు నుంచి మాత్రం సహకారం అందలేదన్నారు. విజయవాడలో ఎంతో గొప్పగా మహిళా పార్లమెంటు నిర్వహించామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, కడపలో అదే స్థాయిలో సదస్సు నిర్వహిస్తుంటే మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ముఖ్యనేతలతో చర్చించిన అనంతరం తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

యువత జల్సా.. చోరీలతో కులాసా

- దొంగలుగా మారిన విద్యార్థులు
- రూ.10 లక్షలు విలువ చేసే 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలి
- విలేకరుల సమావేశంలో ఎస్పీ బాబూజీ



అరెస్టైన దొంగల వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ బాబూజీ, పక్కన అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, సిబ్బంది

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు బానిసలయ్యారు.. జల్సాలకు అలవాటు పడ్డారు.. జల్సాలు చేసేందుకు డబ్బులు కావాలి.. అడిగినన్ని డబ్బులు తల్లిదండ్రులు ఇవ్వరు.. ఒక వేళ ఇస్తే కారణం చెప్పాలి.. జల్సాల కంటే ఎవరూ ఇవ్వరు. ఈ తరుణంలో వారి దృష్టి దొంగతనాలపై పడింది. సులువైన మార్గంలో డబ్బులు సంపాదించడం మొదలుపెట్టారు. ద్విచక్ర వాహనాల చోరీలను ఎంచుకున్నారు. రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలకు నకిలీ తాళాలు పెట్టి దొంగలించడం మొదలు పెట్టారు. జిల్లా వ్యాప్తంగా ఐదు నెలల నుంచి చోరీలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 21 ద్విచక్ర వాహనాలను దొంగలించారు. కానీ వారి దొంగతనాలకు సీసీ కెమెరాలు చెక్ పెట్టాయి. ఓ వాహనాన్ని దొంగతనం చేస్తుండగా సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డు అయ్యాయి. వాటి ఆధారంగా పోలీసులు ఐదుగురు యువ దొంగలను పట్టుకున్నారు. వీరిలో ముగ్గురు చదువుకుంటున్న విద్యార్థులు ఉండటం విశేషం. అరెస్టైన వారిని బుధవారం జిల్లా పోలీసు అధికారి బాబూజీ జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా ఎదుట హాజరు పరిచారు.

★ ఎస్పీ వెల్లడించిన వివరాల మేరకు.. జిల్లాలో ఇటీవల కాలంలో పలు చోట్ల తాళాలు వేసిన ద్విచక్ర వాహనాలు చోరీలకు గురవుతున్నాయి. సంబంధిత ఠాణాల్లో కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు కడప సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల దొంగలపై నిఘా ఉంచామన్నారు. ఇటీవల కాలంలో ఓ కూడలిలో పార్కింగ్ చేసిన వాహనాన్ని దొంగలిస్తుండగా సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డు అయ్యాయి. దృశ్యాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇదిలా ఉండగా ప్రొద్దుటూరులోని వెంకటేశ్వరపేటకు చెందిన గంధం విష్ణు (20), కడప నబీకోటకు చెందిన పోసా మధుసూదన్ (23), కడప రవీంద్రనగర్‌కు చెందిన చల్లా సుదర్శన్ (21), నబీకోటకు చెందిన చెంగల శ్రీనివాస్ (21), కడప భవానీనగర్‌కు చెందిన శివప్రసాద్ (28)లు బుధవారం కడప-రాజంపేట రోడ్డులో వెళ్తుంటే పోలీసులు వారిని ఆపి పత్రాలు అడిగారు. వారి వద్ద వాహనాలకు సంబంధించిన పత్రాలు లేక పోవడంతో అనుమానంతో వారి విచారించగా వాహనాలను దొంగతనం చేశామని ఒప్పుకున్నారు. ఈ మేరకు వారిని విచారించగా 21 వాహనాలు చోరీ చేసినట్లు చెప్పారని ఎస్పీ తెలిపారు. కడపలో 11 వాహనాలు, ప్రొద్దుటూరులో 4, రాయచోటిలో 3, మైదుకూరులో 2, పులివెందులలో 1 చొప్పున 21 వాహనాలను గత ఐదు నెలల కాలంలో దొంగతనం చేశారని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలకు నకిలీ తాళాలు పెట్టి చోరీ చేసే వారని చెప్పారు. వీరిలో విష్ణు బీపీటీ రెండో సంవత్సరం, మధుసూదన్ డిగ్రీ చదివాడు. చల్లా సుదర్శన్ ఇంటర్మీడియట్ చదివి ఖాళీగా ఉన్నాడు. శ్రీనివాస్ ఇంటర్మీడియట్ చదివి కొరియర్ బాయ్‌గా పని చేస్తున్నాడు. శివకుమార్ ఒప్పంద ఉద్యోగిగా పని చేస్తూ జల్సాల కోసమని చోరీలకు పాల్పడ్డారు. చదువుకోవాల్సిన వయస్సులో చోరీలకు పాల్పడటం వల్ల జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎస్పీ అన్నారు. వీరిలో ప్రధాన నిందితుడు విష్ణు అతను ఒక్కడే 14 వాహనాలను దొంగలించారు. ఈ మేరకు వీరందరినీ అరెస్టు చేసి వారి నుంచి రూ.10 లక్షలు విలువ చేసే 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకుని కోర్టులో హాజరు పరచగా రిమాండుకు ఆదేశించినట్లు ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి, ఎస్సైలు నాగరాజు, జీవన్‌రెడ్డి, మోహన్, కుల్లాయప్ప, ఏఎస్సై నాగ మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథ్‌రెడ్డి, సతీష్‌కుమార్, రమణ, పీఆర్వీ.రాజు, కానిస్టేబుళ్లు బి.బాషా, బాలరాజు, శ్యాంప్రసాద్, ప్రభు, సుధాకర్‌రెడ్డిలు ఉన్నారు. వీరిందరిని ఎస్పీ అభినందించారు.


దొంగల నుంచి స్వాధీనపరచుకున్న ద్విచక్ర వాహనాలు



హెడ్‌కానిస్టేబుల్ విశ్వనాథ్‌రెడ్డికి రివార్డు అందజేస్తున్న ఎస్పీ

పిల్లలపై నిఘా ఉంచాలి

పిల్లల తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని ఎస్పీ చెప్పారు. పిల్లలు ఎలా చదువుతున్నారు, రోజు కళాశాలకు వెళ్తున్నారా..? ఎవరి వెంట తిరుగుతున్నారు..? ఎన్ని గంటలకు ఇంటి వస్తున్నారు. వారు నడుపుతున్న వాహనాలు ఎవరివో తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో పిల్లల నడవడికలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలన్నారు. చెడు వ్యసనాల వల్లానే ఇలాంటి చోరీలకు పాల్పడుతుంటారని పేర్కొన్నారు. అలానే ఎవరైనా వాహనాలు కొనేటప్పుడు అన్ని రకాల పత్రాలుంటే కొనుగోలు చేయాలి పత్రాలు లేకుండా వాహనాలను కొంటే అవి దొంగ వాహనాలని ఎస్పీ చెప్పారు. అలానే వాహన యజమానులు ప్రతి రెండేళ్లకొకసారి వాహనానికి సంబంధించి తాళం పరికరాన్ని మార్చుకోవాలి. ఎందుకంటే రెండేళ్లు దాటిన వాహనాలకు ఏ తాళం పెట్టినా వస్తుందన్నారు. అలానే ముందు చక్రానికి తాళం వేసుకునే విధంగా ఉండాలని, దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు ఇతర అన్ని వ్యాపార కూడళ్లు, రద్దీ ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఎస్పీ చెప్పారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ విశ్వనాథ్‌రెడ్డి, కానిస్టేబుల్ బాషాలను ఎస్పీ బాబూజీ అభినందించి వారికి రివార్డ్సు అందచేశారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

డ్రైవర్ అప్రమత్తతతో 44 మంది సురక్షితం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే : ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైన సంఘటన ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలంలోని వేములపాడు ఘాట్ వద్ద మహమ్మదాపురం క్రాస్ రోడ్డులో ఒంగోలు - నంద్యాల రాష్ట్రీయ రహదారిపై బుధవారం వేకువజామున జరిగింది. కడప నుంచి విజయవాడకు వెళ్తున్న మేఘనా ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో 44 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. షార్ట్‌సర్క్యూట్‌తో ఇంజిన్‌లో నుంచి పొగలు రావడంతో గమనించిన డ్రైవర్ ఎస్.కేశవ ప్రయాణికులను అప్రమత్తం చేశారు. వారు బస్సు నుంచి హడావుడిగా దిగేలోపే బస్సులో పొగలు కమ్మేశాయి. అరగంట వ్యవధిలో బస్సు మొత్తం కాలిపోయింది. అసలే అటవీ ప్రాంతం కావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. అర్ధ రాత్రి తర్వాత 2 గంటలకు ప్రమాదం జరగ్గా పోలీసులు, అగ్నిమాపక వాహనం వచ్చేసరికి 4 గంటలయింది. అరగంట వ్యవధిలో వాహనం పూర్తిగా కాలిపోయింది. ట్రావెల్స్ సర్వీసుకు చెందినవారు వెంటనే ప్రయాణికులకు సుమోలు ఏర్పాటు చేసి గమ్యస్థానాలకు చేర్చారు. ఈ బస్సు కడప నుంచి రాత్రి 9.30 గంటలకు బయలుదేరింది. మార్గమధ్యంలో జరిగిన ప్రమాదంలో కడపకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు గణేషరెడ్డి, శైలజలకు చెందిన ధ్రువపత్రాలు, లాప్‌ట్యాప్‌లు కాలిపోయాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందారు. ప్రయాణికులకు చెందిన 50 శాతం లగేజీ వెనుక ఉన్న క్యారేజీలో ఉండటంతో వెంటనే బయటికి తీశారు. ప్రమాద సమయంలో ముగ్గురు వృద్ధులు, నలుగురు పిల్లలు ఉండగా చివరి నిమిషంలో బయటకు తీసుకొచ్చినట్టు ప్రయాణికులు తెలిపారు.


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పెద్ద ప్రమాదం తప్పింది

-ఎస్.కేశవ, డ్రైవరు

వేములపాడు ఘాట్ రోడ్డు దిగిన వెంటనే వాసన, ఇంజిన్ నుంచి కొద్దిపాటి పొగను వస్తుండడంతో గమనించి బస్సును నిలివేశా. వెంటనే ప్రయాణికులు దిగిపోవాలని కేకలు వేశా. అడవీప్రాంతం కావడంతో దొంగలు బస్సును నిలిపివేశారేమోనని కొంతమంది దిగిరాలేదు. వెంటనే నేను, క్లీనర్ బస్సు తగలబడి పోతోందని కేకలు వేయడంతో వారు హాహాకారాలతో దిగేశారు. వృద్ధులు, పిల్లలను దించడానికి కొంత సమయం పట్టింది. పెద్దప్రమాదం త్రుటిలో తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వీరభద్రునికి రూ.21,93,628 ఆదాయం

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే : రాయచోటి భద్రకాళి సమేత వీరభద్రాలయంలో బుధవారం లెక్కించారు. ఆలయంలోని వీరభద్రస్వామి, భద్రకాళిదేవి, గణపతి, శివాలయం, అన్నదానం హుండీల లెక్కింపులో రూ. 21,93,628 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో టి.మంజుల తెలిపారు. 19 గ్రాముల బంగారు అభరణాలు, 1.5 కిలోల వెండి వచ్చిందన్నారు. ఈ లెక్కింపును దేవాదాయశాఖ జిల్లా కార్యాలయం పర్యవేక్షకుడు జె.వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు.. ఈ లెక్కింపులో స్టేట్ బ్యాంక్ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


కానుకలను లెక్కిస్తున్న ఆలయ, బ్యాంకు సిబ్బంది, భక్తులు

దాతల చేయూతతో..

పేదల ఇళ్లల్లో పెళ్లి బాజాలు

25 ఏళ్లుగా పేద జంటలకు పెళ్లిళ్లు చేయిస్తున్న వైనం

'శ్రీ గండి వీరాంజనేయ స్వామి సేవాసమితి' సేవా నిరతి

ఇప్పటి వరకూ 246 పేద జంటలకు వివాహాలు

అన్నదానంతో మొదలై.. ఉచిత పెళ్లిళ్ల వరకూ కార్యకలాపాల విస్తరణ



వేంపల్లె, న్యూస్‌టుడే: పేదల ఇళ్లల్లో ఆ దాతలు పెళ్లి బాజాలు మోగేలా చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ పోషణ కష్టంగా ఉండి, పిల్లల పెళ్లిళ్లు చేయలేని నిరుపేదవారిని గుర్తించి, పుణ్యక్షేత్రమైన గండిలో పేద కుటుంబాలకు చెందిన యువతీయువకులతో వీరు 'ఏడడుగులు' నడిపిస్తున్నారు. గండి వీరాంజనేయస్వామి సేవాసమితి ఈ పెళ్లిళ్లకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చుతోంది. ప్రతి ఏటా స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ఈ సమితి పేద కుటుంబాల పిల్లల పెళ్లిళ్లు చేయిస్తోంది. ఉచిత భోజనంతో మొదలైన ఈ కార్యక్రమం పేద జంటలకు ఉచితంగా పెళ్లిళ్లు చేసే స్థాయికి ఎదిగింది. గత 25 ఏళ్లుగా ఈ సేవా సమితి 246 పేద జంటలకు పెళ్లిళ్లు చేయించి, ఆదర్శంగా నిలిచింది.

వెంకటయ్యతో సేవలు ఆరంభం

కడప పట్టణం ఎర్రముక్కపల్లెకు చెందిన కిరసనాయిల్ వెంకటయ్య అనే దాత 25 ఏళ్ల కిందట గండి కేంద్రంగా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతినిత్యం గ్రామాల్లో తిరిగి కిరసనాయిల్ విక్రయించే ఈయన పేదలకు ఏమైనా చేయాలనే ఉద్దేశ్యంతో మొదట తాను సంపాదించిన డబ్బులో కొంత మొత్తంతో పేదలకు సేవలు అందించాలని నిర్ణయించారు. ఆ మేరకు గండి క్షేత్రంలో ప్రతి ఏటా శ్రావణ మొదటి శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించేవారు. తర్వాత పేద కుటుంబాల వారు తమ బిడ్డలకు పెళ్లి చేసేందుకు ఇబ్బందులు పడుతున్న వైనాన్ని ఆయన కళ్లారా చూశారు. ఈమేరకు 25 ఏళ్ల కిందట ఇక్కడ పేద జంటలకు ఉచితంగా పెళ్లిళ్లు చేసే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ప్రతిఏటా శ్రావణ మొదటి శనివారం గండిలో పేద జంటలకు ఉచిత వివాహాలు చేస్తున్నట్టు ప్రచారం చేస్తారు. తెలిసిన వారికి వర్తమానం పంపిస్తారు. ఆ మేరకు తమ వద్ద పేర్లు నమోదు చేసుకున్న వారికి పెళ్లిళ్లు జరిపిస్తారు. 2012 వరకు వెంకటయ్యే పేద జంటలకు పెళ్లిళ్లు జరిపించారు. ఆ తర్వాత శ్రీ గండి వీరాంజనేయస్వామి సేవా సమితిని స్థాపించి.. అందులో దాతృత్వం ఉన్న వారికి చోటు కల్పించారు. కడపకు చెందిన శ్రీశైలం దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు గువ్వల గంగాధర్, ప్రొద్దుటూరు శ్రీనివాసనగర్‌కు చెందిన కోనేటి మురళి, కడప బైరెడ్డి రామకృష్ణారెడ్డి, సానే శ్రీనివాసులు తదితరులు ఈ సేవాసమితిలో చేరారు. ఈమేరకు ఈ సమితి ఆధ్వర్యంలో పేద జంటలకు పెళ్లిళ్లు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా పేద జంటలకు తాలిబొట్లు, కొత్త దుస్తులు, కాలిమెట్టెలు, బాసికాలు, పూలదండలు ఇస్తారు. అంతేకాకుండా పురోహితులు, మంగళవాయిద్యాలను ఏర్పాటు చేసి ఒకేచోట పెళ్లిళ్లు చేయిస్తారు. ప్రతి జంట తరఫున వంద మందికి భోజనవసతి కల్పిస్తారు. ఇలా ఇప్పటివరకు 246 పేద జంటలకు పెళ్లిళ్లు చేయించారు. దాత కిరసనాయిల్ వెంకటయ్య, కోనేటి మురళిలు సేవా సమితి పేరిట రూ.3 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఈ మొత్తంలో కొంత మొత్తాన్ని తీసి సమితిలోని తోటి దాతలైన గువ్వల గంగాధర్, మరికొందరి సహకారంతో ప్రతిఏటా పేద జంటలకు పెళ్లిళ్లు చేయిస్తున్నారు.



ఇతర సభ్యులతో కలసి ఉచిత వివాహాల గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న దాత వెంకటయ్య



గండి అంజన్న సన్నిధిలో పెళ్లి పందిరిలో పేద జంటలు



పేద జంటలతో దాతలు

మంచి కార్యానికి తోడ్పాటునందిస్తున్నాం



గండి కేంద్రంగా వెంకటయ్య చేపట్టిన ఉచిత పెళ్లిళ్ల కార్యక్రమం చాలా మంచిది. ఈ విషయం తెలిసి నేను కూడా ఆ సేవా సమితిలో చేరా. సమితి కార్యకలాపాల కోసం రూ.50 వేలు డిపాజిట్ కూడా చేశా. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాల వారికి ఎంతో కొంత సాయపడుతున్నామన్న భావన కలుగుతోంది. ఇది నిరంతరం కొనసాగిస్తాం.

- కోనేటి మురళి, సమితి కార్యదర్శి, ప్రొద్దుటూరు.

పేద కుటుంబాలకు మేలు చేయడమే లక్ష్యం



పేద కుటుంబాల వారికి పట్టెడన్నం పెట్టడమే కాకుండా ఆ కుటుంబాల్లోని పిల్లలకు పెళ్లిళ్లు చేయించడమే మా లక్ష్యం. గండి వీరాంజనేయస్వామి ఇష్ట దైవం. ఆయన సన్నిధిలో సేవ చేసేందుకే ఆయన పేరిట సేవా సమితిని ప్రారంభించాం. దాతల సహకారంతో గత 25 ఏళ్లుగా పేద జంటలకు పెళ్లిళ్లు చేస్తూ ఆత్మ సంతృప్తి పొందుతున్నాం.

- కిరసనాయిల్ వెంకటయ్య, సమితి వ్యవస్థాపకుడు, కడప.

పాఠశాలల్లో బయోమెట్రిక్‌కు ఏర్పాట్లు



మాట్లాడుతున్న బయోమెట్రిక్ రాష్ట్ర నోడల్ అధికారి దేవరాజ్



బయోమెట్రిక్ యంత్రాలతో హాజరైన ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే: అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని బయోమెట్రిక్ రాష్ట్ర నోడల్ అధికారి దేవరాజ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలోని డీసీఈబీ హాలులో కడప డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. బయోమెట్రిక్ యంత్రాలు, హాజరు అమలుకు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక నిపుణుల సహకారంతో వారి సమస్యలను పరిష్కరించే, వివిధ అంశాలపై అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. అయితే సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రొజెక్టర్, స్క్రీన్ ఏర్పాటు చేసి వివరిస్తారనీ ప్రస్తుతం అలా చేయలేదనీ పలువురు ఉపాధ్యాయులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ.. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకూ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని సమీక్షించుకునేందుకు ప్రభుత్వం షెడ్యూలు ఇచ్చిందన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకూ ప్రస్తుతం ఆయా పాఠశాలలకు పంపిన బయోమెట్రిక్ యంత్రాలు పని చేస్తున్నాయా, లేదా పరిశీలించడం, అప్‌డేట్ చేయించడం వంటి చర్యలు చేపడతామన్నారు. 4 నుంచి 6వ తేదీ వరకూ కొత్త యంత్రాలను ఇవ్వడం, రీప్లేస్ చేయడం వంటివి చేస్తామన్నారు. అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు బయోమెట్రిక్ యంత్రాలు అందజేశారన్నారు. వచ్చే నెల 7వ తేదీ నుంచి ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు అమలు అయ్యేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఒక్కో జిల్లాకు ఒక్కో రాష్ట్రస్థాయి నోడల్ అధికారిని ప్రభుత్వం నియమించిందని వివరించారు. కార్యక్రమంలో ఐసీటీ రాష్ట్ర రీసోర్స్‌పర్సన్ శ్రీనివాసులు, కడప డిప్యూటీ ఈవో జిలానీబాషా పాల్గొన్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

యోవేవి (కడప, న్యూస్‌టుడే): యోగి వేమన విశ్వవిద్యాలయంలో వైభవంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు జరిగాయి. బుధవారం భక్తి శ్రద్ధలతో పార్వతి తనయుడి నిమజ్జనం ఊరేగింపు యాత్ర వేడుకగా సాగింది. విశ్వవిద్యాలయమంతా డప్పు, చప్పుళ్లతో యువతీ, యువకుల కోలాహలం మిన్నంటింది. ఊరేగింపు మధ్యాహ్నం రెండు గంటలకు మొదలై రాత్రి ఏడు గంటల సమయంలో ఫాతిమా కళాశాల దగ్గర నిమజ్జనం పూర్తయ్యింది. యోవేవి అధికారులు సహకారంతో వినాయకుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. నిమజ్జనంలో విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



గణేశుని నిమజ్జనం ఊరేగింపు యాత్రలో పాల్గొన్న విద్యార్థులు

రైల్వేకోడూరు

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

చిట్వేలి, న్యూస్‌టుడే: దాతలు చేయూతనందించి ప్రోత్సహిస్తే ప్రభుత్వ బడులు మరింతగా అభివృద్ధిని సాధిస్తాయని చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం "కట్టా ప్రకాష్‌మౌళి చారిటబుల్ ట్రస్టు" వారు చిట్వేలి ఉన్నత పాఠశాల యందు చదువులో ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనభ్యసించిన కట్టా ప్రకాష్‌మౌళి అంచెలంచెలుగా ఎదిగి లండన్ నగరంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నతోద్యోగం నిర్వహించారు. ఆయన అకాల మరణంతో వారి తల్లిదండ్రులు పెనగలూరు మండలం రాజుపాళెంకు చెందిన కట్టా రాగమ్మ, కట్టా రామయ్యలు ఛారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రకాష్‌మౌళిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై డాక్టర్‌నాయక్ అన్నారు.

మూడు ఇళ్లల్లో చోరీ



బీరువాను పగలకొట్టిన దృశ్యం

రాఘవరాజుపురం-రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని రాఘవరాజుపురంలో మంగళవారం అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరి జరిగింది. వివరాల్లోకి వెళితే.. తాల్లపాక చంద్రారెడ్డి ఇంటిలో 2 లక్షలు విలువచేసే బంగారు, రూ.30 వేలు క్యాష్, ఒక ద్విచక్రవాహనం చోరీకి గురైందన్నారు. అలాగే నిమ్మకాయల పాలరెడ్డి ఇంటిలో బీరువా పగలకొట్టి ఒక జత కమ్మలు, రూ.16 వేలు నగదు దొంగలు తీసుకెళ్లినట్టు చెప్పారు. నిమ్మకాయల లక్ష్మీరెడ్డి ఇంటిలో బీరువా పగలకొట్టి ఏమీ లేకపోవడంతో వెనుదిరిగినట్టు తెలిపారు. మంగళవారం వీరంతా వారివారి ఇళ్లకు తాళం వేసుకుని మరొకచోట పడుకోవడంతో ఈ చోరీ జరిగిందన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వెలుగు సిబ్బంది సమీక్ష సమావేశం

చిట్వేలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెలుగు సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ప్రాజెక్టు డైరెక్టరు శ్రీరామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో చిట్వేలి, పెనగలూరు మండలాల్లో పని చేయుచున్న వీవోఏ, సీసీలు, ఏపీఎంలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, హార్టీకల్చర్, పశుగ్రాసంపై సమీక్షలు చేస్తామన్నారు. లక్ష్యాలను చేరుకాని సీసీలకు చార్జ్ మెమో ఇస్తామన్నారు. పనితీరు మార్చుకోకపోతే సస్పెండ్ చేస్తామని తెలియజేశారు. పండ్లతోటలకు ఫిట్టింగ్ 33 ఎకరాల్లో చేశామని, మిగతాది తొందరలో పూర్తి చేయాలని మామిడి, నిమ్మ మొక్కలు నాటించాలని సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్, పశుగ్రాసంపైన కూడా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సూచించారు. సంఘంలో ఉన్న లావాదేవీలను, సీఈఎఫ్, బ్యాంకులోన్స్ సకాలంలో చెల్లించాలని తెలిపారు.



సిబ్బందికి సూచనలిస్తున్న అధికారి

మట్కాపై వ్యాసరచన పోటీలు

చిట్వేలి, న్యూస్‌టుడే: మట్కా మహమ్మారిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై డాక్టర్‌నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు మట్కాపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. "సమాజంలో మట్కా నిర్మూలన" అనే అంశంపై పదోతరగతి విద్యార్థులకు నిర్వహించారు.

'గుడ్లు' తేలేస్తున్నారు..!

- విద్యార్థులకు అందని పౌష్టికాహారం
- వారంలో మూడు గుడ్లు ఒట్టిమాటే
- సక్రమంగా సరఫరా చేయని ఏజెన్సీలు
- రంగుమారని గుడ్లు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఓబులవారిపల్లె, కోడూరు, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన వంట ఏజెన్సీ నిర్వాహకులు గుడ్లను సరఫరా చేయడం లేదు. ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారంలో మూడుగుడ్లు అందించాలని అధికారుల ఆదేశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఆగస్టు 1 నుంచి ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు మూడు రోజులకు కలిపి మూడు రకాల గుడ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే నెల గడిచినా ఎటువంటి మార్పు రాలేదు. కొత్తగా మూడు గుడ్లు ఇవ్వకపోయిన గతంలో ఇస్తున్న రెండు గుడ్లు సక్రమంగా వడ్డిస్తే చాలని విద్యార్థులు వాపోతున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, కోడూరు, పెనగలూరు మండలాల్లో 314 ప్రాథమిక, 31 ప్రాథమికోన్నత, 34 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు, ఒక ఆదర్శ పాఠశాల, నాలుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 24 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరికీ పోషకాహారం సక్రమంగా అందలేదని చెప్పవచ్చు.

ఆదిలోనే ఇలా..

మధ్యాహ్న భోజన ఏజెన్సీలు గుడ్లు, అరటి పండ్లు సక్రమంగా అందించడం లేదని ప్రభుత్వం భావించి.. ఏజెన్సీల ద్వారా గుడ్లను విద్యార్థుల సంఖ్యను బట్టి సరఫరా చేస్తున్నారు. జులై నెల 31న అన్ని పాఠశాలలకు దిగుమతి చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల నుంచి ఒక్కో విద్యార్థికి సంబంధించి రూ.2.35 చొప్పున వసూలు చేసి ఏజెన్సీ నిర్వాహకులకు అందించాల్సి ఉంది. పక్కాగా న్యాయం జరుగుతుందని భావించారు. ఆదిలోనే అడ్డంకులు ఎదురైయ్యాయి. ఆగస్టు నెలంతా అందాల్సినవి.. బిల్లుల చెల్లింపు ఉంటుందా.. లేదా..? అనేది అనుమానాలు తలెత్తుతున్నాయి. రంగులుమార్చి వారానికి మూడు రోజులకు సరిపడే గుడ్లను అందిస్తామని చెప్పిన వారు ఒక గుడ్డు కూడా అందించలేదు.

ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు వీరు. ఈ పాఠశాలలో ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు నెలరోజులు పాటు గుడ్డు వడ్డించలేదు. ఆరు నుంచి పదో తరగతి వరకు సుమారు 450 మంది విద్యార్థులు ఉన్నారు. ఈనెల నుంచి ప్రభుత్వం వారానికి మూడు గుడ్లు పెట్టాలని, అవి తమే నేరుగా పాఠశాలకు మంజూరు చేస్తామని చెప్పడంతో వంట ఏజెన్సీ గుడ్లు కొనుగోలు చేయలేదు. అంతే కాకుండా ఏజెన్సీలకు బయట మార్కెట్‌లో గుడ్లు తెస్తే డబ్బులు ఇవ్వమని ఎస్ఎంఎస్ అందిందని నిర్వాహకులు చెబుతున్నారు. దీనితో వారానికి మూడు గుడ్లు దేవుడు ఎరుగు.. ఈనెలకు ఒకటి కూడా లేకుండా పోయిందని విద్యార్థులు చెబుతున్నారు.





ఈ చిత్రంలో కనిపిస్తున్నది చిన్నఓరంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు. మధ్యాహ్నం భోజనం వడ్డించుకుంటున్నారు. వారికి మెనూ అమలు చేయరు. ఏజెన్సీలకు తోసింది వడ్డిస్తారు. వారంలో ఒక రోజు గుడ్డు పెడతారని ఉపాధ్యాయులు అంటున్నారు. అయితే కనీసం రెండు రోజులైనా వడ్డించాలని ఉపాధ్యాయులు ఏజెన్సీలకు చెబుతున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం తక్కువ రాకుండా ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని ఏజెన్సీలతో గుడ్లు వడ్డించేలా చేస్తే బాగుంటుంది.

ఏజెన్సీలు ఇవ్వడం లేదని చెబుతున్నారు



సోమ, బుధ, శుక్రవారం గుడ్లు అందించాలి. కాని ఇవ్వడంలేదు. ఎందుకని అడిగితే ఏజెన్సీవారు సరఫరా చేయలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాలకులు, అధికారులు చొరవ చూపి సక్రమంగా గుడ్లు పంపిణీ జరిగేలా చూస్తే బాగుంటుంది.

- జగదీష్‌కుమార్, 9వ తరగతి, విద్యార్థి.

బయట మార్కెట్‌లో కొనుగోలు చేయవద్దని.



బయట మార్కెట్‌లో గుడ్లు కొనుగోలు చేయవద్దని ఎస్ఎంఎస్‌లు వచ్చాయి. ఇలా చేస్తే డబ్బులు ఇవ్వమన్నారు. అందుకే ప్రభుత్వమే గుడ్లు కొని సరఫరా చేసేవారు గుడ్లు వడ్డించలేదు. ఈ నెలలో పిల్లలకు గుడ్లు పెట్టలేదు. ఉన్నతాధికారులు వడ్డించమంటే వడ్డించేందుకు సిద్ధం

- శంకర్‌రెడ్డి, వంట ఏజెన్సీ, ఓబులవారిపల్లె

తప్పకుండా అందించాలి.



తప్పకుండా సోమ, బుధ, శుక్రవారాల్లో విద్యార్థులకు గుడ్డు అందించాలి. పాఠశాలకు వారం ముందే సరఫరా చేయాలి. ఏజెన్సీలతో చర్చించి తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటా. ప్రభుత్వం గుడ్లు మంజూరు చేస్తుందని రాతపూర్వకంగా ఇప్పటికీ ఆదేశాలు రాలేదు. ఆదేశాలు వచ్చే వరకు ఆయా పాఠశాలలో మెనూ ప్రకారం గుడ్లు వడ్డించాలి. ఏ పాఠశాలకైనా అందకపోతే వెంటనే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇవ్వాలి. **- రంగనాథయ్య, ఎంఈవో, పుల్లంపేట.**



పాఠశాలలకు అందని కోడిగుడ్లు

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : ఆనందోబ్రహ్మ **శ్రీ కృష్ణా :** అర్జున్ రెడ్డి, **లవ :** నేనేరాజు నేనే మంత్రి, **సిద్ధేశ్వర :**జయ జానకీ నాయకా. **ఎస్ఆర్ :** వివేకం

సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే :పేద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో బాగంగా బుధవారం రాత్రి బాలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని శివాజీనగర్ ఎస్టీకాలనీలో ఎంపీడీవో, మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి స్వయంగా సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, విద్య, వైద్యలకు సంబంధించిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సి ఉందని గ్రామస్థులు అధికారులకు విన్నవించుకొన్నారు. గ్రామంలో 300 మీటర్లు సిమెంటు రోడ్డు అవసరమని తెలిపారు. గ్రామంలో 70 కుటుంబాలు ఉన్నారని అందులో 40 మంది పిల్లలు ఉన్నా అంగన్వాడీ భవనం లేదని అధికారులకు చెప్పారు. 30 కుటుంబాలకు పక్కా గృహాలు లేవని ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని విన్నవించారు.

ఎన్ఆర్‌పురం, సిద్దవరం(పెనగలూరు): గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో ప్రతాప్ తెలిపారు. బుధవారం ఎన్ఆర్‌పురం పంచాయతీ పల్లంపాడు దళితవాడలో తహసీల్దార్, సిద్దవరం దళితవాడలో ఎంపీడీవో పల్లె నిద్ర కతార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. పల్లంపాడు దళితవాడలలో తహసీల్దార్ ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైనా కట్టుకోని వారికి కట్టుకోవాలని అవగాహన కల్పించారు.



పల్లె నిద్ర కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

స్పందనకు వందనం: కార్యాలయ భవనానికి పైకప్పు ఏర్పాటు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండలాభివృద్ధి కార్యాలయం పైకప్పు ఐదేళ్లక్రితం పాడైపోయింది. ఎంపీడీవో కార్యాలయం కప్పు పాడైపోవడంతో కొద్దిపాటి వర్షం పడినా నీళ్లు కార్యాలయంపై నిలువ ఉండేవి. 'ఈనాడు' పత్రికలో వరుస కథనాలు రావడంతో స్పందించిన ఎంపీపీ వెంకటేశ్వరరాజు కొత్తగా కార్యాలయం పైకప్పును ఏర్పాటు చేశారు. నాణ్యతతో కూడిన ఫైబర్‌ను ఏర్పాటు చేశారు. ఇక ఎంత వర్షం కురిసినా కార్యాలయంలో నీరు ఉండదు. కార్యాలయానికి వచ్చే అధికారులకు, ప్రజలుకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.



గతంలో పాడైపోయిన పైకప్పు



ఎంపీడీవో కార్యాలయంపై ఏర్పాటు చేసిన పైకప్పును పరిశీలిస్తున్న ఎంపీపీ

రైల్వేకోడూరు

అయిదుగురు అరెస్టు.. రూ.64,500 నగదు స్వాధీనం

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లి పరిసరాల్లో జూదం ఆడుతున్న అయిదుగురిని బుధవారం అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ. 64,500 నగదు, ఆరు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ముందస్తు వైద్యశిబిరాలు

దోమల నివారణకు తెరలు వాడండి



సీతారాంపేటలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి దేవేంద్రరెడ్డి



ఇండ్లలోని తొట్లల్లో దోమ లార్వాకై అన్వేషిస్తున్న ఆరోగ్యసిబ్బంది

సీతారాంపేట(పుల్లంపేట), న్యూస్‌టుడే: జ్వరాలు తరచుగా వచ్చే గ్రామాలను గుర్తించి ముందుస్తుగా వైద్యశిభిరాలను నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారి దేవేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపేట గ్రామంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల చుట్టు ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని, మురుగునీరు నిల్వలేకుండా చూడాలన్నారు. దోమల ద్వారానే వ్యాధులు వ్యాప్తి చెంది కష్టాలు వస్తాయని చెప్పారు. ముందస్తుగా అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం 68 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇళ్లలో దోమ లార్వాకై అన్వేషించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణమోహన్, పీహెచ్‌వో రాజమ్మ, పర్యవేక్షకులు నాగవల్లి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన గుంతలకు మరమ్మతులు



రోడ్డు భవనాల శాఖ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌ఐ

రెడ్డిపల్లె పేట(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగి ఒకరు ప్రాణాలు కోల్పోగా మరి కొందరూ తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైనారు. బుధవారం రోడ్డు భవనాల శాఖ సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనులను ఎస్‌ఐ చెన్నకేశవ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. పులంపేట మండలంలో పలు ప్రాంతాల్లో గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలైనారన్నారు. జాతీయ రహదారిలో ఎక్కడా చిన్న గుంత లేకుండా మరమ్మతులు చేపట్టాలని వారికి సూచించారు. గుంతలు లేకుండా ఉంటే ఎలాంటి ప్రమాదం జరగదని దీంతో అందరూ క్షేమంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు, రోడ్డభవనాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవు



ప్రభుత్వ భూమిలో నాటిన సిమెంటు దిమ్మెలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వత్తలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములను ఆక్రమించుకొంటే చర్యలు తప్పవని తహసీల్దారు గౌరీ శంకరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వత్తలూరు పంచాయతీ దేవసముద్రం రెవెన్యూ పరిధిలోని 568 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమించుకొన్నట్లు అందిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆక్రమించుకోవడానికి నాటిన దిమ్మెలను తొలగించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొంటే ఎంతటివారైన ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే పలుప్రాంతాల్లో బోర్డు నాటామని తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొంటామని సూచించారు. కార్యక్రమంలో డీటీ మురళీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయుడు శివకుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బాలిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు శివకుమార్, జ్యోతి సందర్భంగా బుధవారం వారిని ఘనంగా సన్మానించారు. ఎనిమిది సంవత్సరాలు పాటు వారు గ్రామంలో విద్యార్థులకు చదువు నేర్పారు. సర్పంచి హరిబాబు, పాఠశాల కమిటీ ఛైర్మన్ సుబ్బరాజు, ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల ఉజ్వల భవిత, విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేశారని గ్రామస్థులు అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచడంలోను, స్వచ్ఛభారత్, సామాజిక సేవలందించడంలో వారు ముందంజలో ఉంటారని చెప్పారు.

సామర్థ్యాల ఆధారంగా బోధన సాగాలి



పుత్తనవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలన పరిశీలిస్తున్న ఎంఈవో రంగనాథయ్య

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన సాగాలని ఎంఈవో రంగనాథయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పుత్తనవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి గుడ్లు మంజూరయ్యే వరకు వంట ఏజెన్సీలు గుడ్లను కొనుగోలు చేసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. మండలానికి గుడ్లు ఇంకా మంజూరు కాకపోవడంతో వంట ఏజెన్సీలే అందించాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంతో పాటు పాఠశాలలో పలు దస్త్రాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల రవి జయంతి



పట్టణంలోని తెదేపా కార్యాలయంలో కేక్ కోస్తున్న తెదేపా కార్యకర్తలు

రైల్వేకోడూరు గ్రామీణ: తెదేపా దివంగత నేత పరిటాల రవి జయంతి వేడుకలు యువసేన అధ్యక్షుడు లక్ష్మిపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే రేనిగుంటలోని అభయక్షేత్రంలో తెదేపా ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్యక్షతన 200 మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కార్యకర్తలు ప్రసాద్, శివ, గణేష్, ధన తదితరులు పాల్గొన్నారు.

ఉపజలాశయాల్లోకి స్వల్పంగా చేరిన నీరు



ఉపజలాశయం-1లో నిల్వ ఉన్న నీరు

మైదుకూరు, న్యూస్‌టుడే : నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షాలతో తెలుగుగంగ ఉపజలాశయాల్లో నీటి మట్టం కొద్దిగా పెరిగింది. ఉపజలాశయం-1, 2లో 0.0884 టీఎంసీలు చేరినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు కాల్వలు కొండలకు ఆనుకుని నిర్మించారు. అల్పపీడన ప్రభావంతో ఈనెల 24న రాత్రి భారీ వర్షం నమోదైంది. మైదుకూరు ప్రాంతంలోని వాగులు, వంకలు ప్రవహించి చెరువులు జలకళ సంతరించుకున్నాయి. నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షంతో వాగులు, వంకలు ప్రవహించి తెలుగుగంగ ఉపజలాశయాల్లోకి నీరు చేరింది. ఉపజలాశయం-1లో ఈనెల 25న 0.3915 టీఎంసీలు నీరు ఉండేది. వర్షాల తర్వాత 0.4281 టీఎంసీలకు చేరింది. ఉపజలాశయం-2లో 24న 0.6593 టీఎంసీల నీరు ఉండేది. వర్షాల తర్వాత 0.7111 టీఎంసీలకు చేరింది.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సమస్యలపై ఆరా.. పరిష్కారానికి ఆదేశం





నూతనంగా నిర్మిస్తున్న గృహాలను పరిశీలిస్తూ.. పాళెం గొల్లపల్లెలో చెరువు దగ్గర పరిశీలిస్తున్న కలెక్టర్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే : ఉద్యాన శాఖ అధికారులు సరిగా పనిచేయడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ బాబారావు నాయుడు పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలం పాళెం గొల్లపల్లె పంచాయతీలో ఆయన పల్లెనిద్ర అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. గొల్లపల్లెలో ఫారంపాండ్ గుంతలను, చెరువులను మండల స్థాయి అధికారులు, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులతో కలిసి పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చాడాలని ఆదేశించారు. అంగన్వాడీ, ప్రభుత్వం పాఠశాల రికార్డులను పరిశీలించారు. వారికి నాణ్యమైన విద్య, పోషకహారం అందించాలన్నారు. దళితవాడ కుటుంబాలతోనూ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు సౌకర్యం, ఇళ్లు లేవని తెలిపారు. అదే గ్రామ పంచాయతీలోని మాలపల్లెకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామ ప్రజలు తెలపగా సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. చెంచర్లపల్లెలోని రైతులు పొలాలకు దారి కావాలని కోరగా ఆయన ఆ దారి ఎక్కడ కావాలో చెప్పమనగా ఆ గ్రాస్థులు చూపించిన దారిని ఏర్పాటు చేస్తామన్నారు. పాళెం గొల్లపల్లెలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫారంపాండ్, చెక్‌డ్యాంలను నిర్మించాలని ఉపాధి సిబ్బందికి తెలిపారు. అర్హులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ అధికారులకు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కోనంపేట పంచాయతీలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో డీఎంహెచ్‌ఓకు చెరవాణి ద్వారా తెలిపి వెంటనే కోనంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రజల అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో తాహసీల్దారు దేవళా నాయక్, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, ఎంఈఓ చక్రేనాయక్, ఆర్రై కృపావతి, వ్యవసాయ శాఖ అధికారి ఎస్వీ రమణారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి చందన, గృహనిర్మాణ శాఖ ఏఈ రెడ్డెన్న, ఏపీఓ సుధారాణి, ఏపీఎం శ్రీనివాసులురెడ్డి, ఈవోపీఆర్డీ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాలాడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచి రెడ్డెమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ కోసం విద్యార్థుల నిరసన





నినదిస్తున్న నాయకులు

← విద్యార్థుల మానవహారం

మైదుకూరు, న్యూస్‌టుడే : జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనే డిమాండుతో బుధవారం మైదుకూరులో విద్యార్థులు కదం తొక్కారు. పట్టణంలోని నాలుగురోడ్లు, పొట్టిశ్రీరాములు కూడలిలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ మానవహారంగా నిలిచారు. వాహన రాకపోకలను అడ్డుకున్నారు. ఉక్కు పరిశ్రమ కోసం సీఐటీయూ, రాయలసీమ అభివృద్ధి వేదిక, భారత విద్యార్థి సమాఖ్య, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణం ముందు మంగళవారం 24 గంటల నిరాహారదీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. బుధవారం దీక్షల విరమణ అనంతరం ప్రజా సంఘాల నాయకులు కళాశాలల విద్యార్థులతో కలిసి ప్రదర్శనగా నాలుగు రోడ్లు, పొట్టిశ్రీరాములు కూడళ్లకు చేరుకుని మానవహారంగా నిలిచి ఉక్కు పరిశ్రమ కోసం నినదించారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగుల ఉపాధి వలసలు నిరోధించాలని నాయకులు డిమాండు చేశారు. నాయకులు స్పందించి ఉక్కు పరిశ్రమ కోసం చేసే పోరాటానికి కలిసిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి.శివకుమార్, బాలాజీ, ఆశీర్వాదం, నవీన్, వెంకటసుబ్బయ్య, రాయలసీమ అభివృద్ధి వేదిక డివిజన్ కన్వీనర్ వై.రవికుమార్, ఎస్‌ఎఫ్ఐ నాయకులు సునీల్, సుధాకర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగరాజు, తోపుడుబండ్ల వ్యాపారుల సంఘ నాయకుడు జహంగీర్, ప్రజాసంఘాల నాయకులు నరసింహులు, జగన్ షరీఫ్, సుబ్బరాయుడు, శంకర్, థామస్ తదతరులు పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో సెలంబమ్ పోటీలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప జిల్లాలో రాష్ట్రస్థాయి సెలంబమ్ పోటీలు సెప్టెంబర్ 2, 3వ తేదీలలో కడప నగరంలోని చంద్రమౌళీ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెలంబమ్ అసోసియేషన్ ఛైర్మన్ వై.శివకృష్ణమూర్తి, జిల్లా అసోసియేషన్ సభ్యులు దామోదర్, వెంకటేష్, మస్తాన్ హుస్సేన్, రాజశేఖర్‌లు ప్రకటనలో తెలిపారు. శివకృష్ణమూర్తి మాట్లాడుతూ.. కడప నగరంలో మొదటిసారి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించుటకు ఎంతో గర్వపడుతున్నామని ఈ పోటీల్లో క్రీడాకారులందరూ పాల్గొని కడపకు మంచి పథకాలు తేవాలని కోరారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలలో అన్ని జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని వారికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చామని తెలిపారు.

పద్యార్చన పోటీల్లో వైష్ణవి ప్రతిభ



వైష్ణవిని అభినందిస్తున్న డీఈవో శైలజ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని కడప డీఈవో శైలజ పేర్కొన్నారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న స్థానిక సీపీ భాషా పరిశోధన కేంద్రంలో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు పద్యార్చన పోటీలను జిల్లాస్థాయిలో నిర్వహించారు. ఈ పోటీల్లో చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లె మండల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని వైష్ణవి అద్భుత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయిలో ద్వితీయస్థానాన్ని కైవసం చేసుకుంది. అంతేగాక జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, ఎస్పీ బాబూజీ చేతులమీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ మేరకు బుధవారం కడప డీఈవోను మండల విద్యాధికారి నాగమునిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వీరేంద్రరావు, తెలుగు ఉపాధ్యాయుడు సాయిప్రసాద్‌లు విద్యార్థిని వైష్ణవి కలిశారు. విద్యార్థిని సాధించిన ఘనతను వారు వివరించారు. ఈ మేరకు డీఈవో మాట్లాడుతూ... గ్రామీణస్థాయి విద్యార్థిని పద్యార్చన పోటీల్లో ద్వితీయస్థానాన్ని జిల్లాస్థాయిలో కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ మేరకు వైష్ణవితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

జిల్లాకు రూ.3.69 కోట్లు కేటాయింపు

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జలసిరి ద్వారా జిల్లాలోని 344 బోరు బావుల తవ్వకం, సౌర పంపుసెట్లను అమర్చేందుకు ప్రభుత్వం రూ.3.69 కోట్లు కేటాయించిందని నాబార్డు ఏజీఎం బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తంలో నాబార్డు రుణం రూ.221.25 లక్షలని పేర్కొన్నారు. నాబార్డు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్టీఆర్ జలసిరి ప్రాజెక్టు రెండో దశ నిర్మాణం కోసం రూ.116.51 కోట్ల రుణం మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 18117 బోరుబావుల తవ్వకం చేపడుతున్నారని వివరించారు. ఈ బోరుబావుల నుంచి నీటిని తోడేందుకు సౌర పంప్‌సెట్లను అమర్చడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి 27 వేల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుందని చెప్పారు.

పదోన్నతికి రూ.50 వేలివ్వాలా?

(మొదటిపేజీ తరువాయి) ఆరోపించారు. క్లర్క్‌కు రూ.5 వేలు, డిప్యూటీ ఈవోకు రూ.15 వేలు, మొత్తంగా డీఈవో కార్యాలయంలో రూ.50 వేలు చెల్లించుకోవాలని ఉపాధ్యాయులకు తెలియజేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఎయిడెడ్ పాఠశాలలన్నింటినీ ఒకే విభాగం వారు చూసేవారని, ప్రస్తుతం కొన్ని పాఠశాలలను కొంత మంది చొప్పున పంచుకున్నారని. ప్రతి ఒక్కరికీ డబ్బులు అందాలన్న లక్ష్యంతోనే అన్ని విభాగాలుగా విభజించుకున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై డీఈవో శైలజ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నాయకులు, డీఈవో మధ్య కాసేపు తీవ్రస్థాయి వాగ్వాదం జరిగింది. గతంలోనే డీఈవో కార్యాలయంలో డబ్బుల ఆరోపణలనే మీ దృష్టికి తీసుకు వచ్చామని నాయకులు తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలల్లో నియామకాలకు సంబంధించి ఆగ మేమూల మీద చర్యలు తీసుకున్నారని నాయకులు మాట్లాడగా ఆగ్రహంతో డీఈవో 'బయటకు వెళ్లిపోండి' అంటూ వారిపై మండిపడ్డారు. సమస్యను పరిష్కరించాలని వస్తే ఇలాగేనా డీఈవో స్పందించేది, ఇదే తీరుతో వ్యవహరిస్తే ఇక్కడే బైఠాయిస్తాం అంటూ నాయకులు స్పష్టం చేశారు. అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆరు నెలల తర్వాత నియామకాల ప్రక్రియ చేపట్టామని.. అలా మాట్లాడటం సరికాదని డీఈవో పేర్కొన్నారు. ప్రస్తుతం పదోన్నతుల అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి వారంలోపు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇవ్వడంతో నాయకులు వెనుదిరిగారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు బాలశౌరిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు బాలజోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బెస్ట్ అవైలబుల్' పాఠశాలల్లో ప్రవేశాలు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే : జిల్లాలోని గిరిజన వర్గాలకు (ఎస్టీలకు) చెందిన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి లలితాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. 3, 5, 8వ తరగతుల్లో ప్రవేశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 110 మంది విద్యార్థులకు ప్రవేశాలుంటాయని, వీటిలో 50 శాతం సీట్లను 3వ తరగతి విద్యార్థులకు, 25 శాతం 5వ తరగతివారికి మిగిలిన 25 శాతం సీట్లను 8వ తరగతి విద్యార్థులకు కేటాయించినట్లు వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రవేశాలను కోరుకునే వారు కుల, ఆదాయ, విద్యార్హతలు, నివాస, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, బ్యాంకు ఖాతా పుస్తకం నకలును జతపరుస్తూ సెప్టెంబరు 8వ తేదీలోపు జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి గర్భంలోనే పసిబిడ్డ మృతి



పోలీసులను ఆశ్రయించిన గౌతమి భర్త లక్ష్మీనర్సయ్య, తల్లి



కడుపులోనే మృతిచెందిన ఆడబిడ్డ

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అనంతరాజుపేటకు చెందిన లక్ష్మీనర్సయ్య, భార్య గౌతమి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. వీరికి మూడు సంవత్సరాల క్రితం ఒక పాప పుట్టింది. ప్రస్తుతం గౌతమి నిండు గర్భిణి. రైల్వేకోడూరు పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకుంటూ మందులు తీసుకుంటూ ఉండేదని బాధితులు తెలిపారు. ఈ నెల 26న ఆసుపత్రికి వచ్చి ప్రసవం తేదీ చెప్పమని వైద్యురాలిని అడిగారు. ఇందుకు ఆ వైద్యురాలు స్కానింగ్ తీసి వైద్యపరీక్షలు చేశారు. అనంతరం కడుపులో ఉమ్మనీరు తక్కువగా ఉందని, బీపీ ఉందని తెలిపి మందులు రాసిచ్చి పంపినట్లు చెప్పారు. అదేరోజు రాత్రి కడుపునొప్పి ఎక్కువగా రావడంతో ఆసుపత్రికి వచ్చి చూపించగా ఉమ్మనీరు లేదు తక్షణం తిరుపతి ప్రసూతి ఆసుపత్రికి తీసుకెళ్లండి అని తెలిపినట్లు చెప్పారు. అక్కడ నుంచి అదేరాత్రి అంబులెన్స్‌లో తిరుపతి ప్రసూతి ఆసుపత్రికి వెళ్లి చూపించుకున్నామన్నారు. వైద్యపరీక్షల అనంతరం కడుపులో బిడ్డ చనిపోయి రెండు రోజులు కావస్తుందని వైద్యులు తెలిపారన్నారు. అక్కడ వైద్యులు కడుపులో మృతిచెందిన బిడ్డను బయటకు తీసి తల్లిప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. కడుపులో మృతిచెందిన బిడ్డ ఆడబిడ్డ అని చెప్పారు. దీనంతటికి రైల్వేకోడూరులోని ఆ ప్రైవేటు ఆసుపత్రి వైద్యసిబ్బందే కారణమని బుధవారం గౌతమి భర్త లక్ష్మీనర్సయ్య, తల్లి పోలీసులను కలిసి న్యాయం చేయాలని ఆసుపత్రి యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఆ ప్రైవేటు ఆసుపత్రికి చెందిన డాక్టర్ను వివరణ అడగ్గా మావైపు ఎటువంటి తప్పులేదని మేమే అంబులెన్స్‌ను తెప్పించి తిరుపతికి పంపించామని తెలిపారు. తల్లి కడుపులో పూర్తిగా ఉమ్మనీరు పోయి, బీపీ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఇలా జరిగే అవకాశం ఉంటుందన్నారు.

స్వగృహ.. సమస్తం నిస్పృహ!



రాయచోటి సమీపంలోని రాజీవ్ స్వగృహ కాలనీలో ఏడేళ్లుగా పునాదులకే పరిమితమైన నిర్మాణాలు

(మొదటిపేజీ తరువాయి) రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాజీవ్ స్వగృహ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి పూనుకొన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వారికి తక్కువ వ్యయంతో మెరుగైన గృహ సౌకర్యాన్ని కల్పించాలనేది ప్రధాన ఉద్దేశం. లబ్ధిదారులు, బ్యాంకు రుణంతో నిర్మాణాలు పూర్తిచేయాలని కొన్ని పట్టణాలు, నగరాలను ఎంపిక చేశారు. విలువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాలనీల ఏర్పాటుకు పూనుకొన్నారు. అలా జిల్లా పరిధిలోనూ రాయచోటి, కడప, రాజంపేట ప్రాంతాల్లోనూ 150 ఎకరాలను ఇందుకోసం సేకరించి ఇంటి నిర్మాణాలకు కేటాయించారు.

ఇదీ పరిస్థితి..: జిల్లా పరిధిలో కేవలం రాయచోటిలో మాత్రం పనులు కొంత నడిచాయి. రాజంపేటలో మందకొడిగా ఆరంభం కాగా.. కడపలో మాత్రం ఆ పరిస్థితి లేదు. రాయచోటిలో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఇక్కడ రింగ్‌రోడ్డును ఆనుకుని ఉన్న కొండలు, గుట్టల్లో 54 ఎకరాలను స్వగృహ కాలనీ కోసం కేటాయించారు. మొత్తం 513 ప్లాట్లుగా విభజించి.. లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. 2010లో ఇక్కడ పనులు ప్రారంభం కాగా.. ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. కేవలం 120 ఇళ్లు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తుండగా.. మిగిలిన వాటి గురించి పట్టించుకునే వారే లేరు. పూర్తయిన నిర్మాణాలు నాన్నాళ్లకే పగుళ్లిచ్చాయి. ఎప్పుడు కూలుతాయో తెలియని స్థితి. కిటికీలు, తలుపులు చెదలు పట్టి శిథిలమవుతున్నాయి. గోడలు బీటలు వారాయి. చిన్నపాటి వర్షం పడినా పైకప్పు ఉరుపుతో కనిపిస్తోంది. పిచ్చిమొక్కలు, ముళ్లకంపల మధ్యన దర్శనమిస్తున్నాయి. రాత్రి పూట విషపు పురుగుల భయం. తాగునీటి పైపులైన్లు లేకపోవడంతో దాహార్తి తప్పడం లేదు. విద్యుత్తు సరఫరాకూ సంకటంగా మారింది. చివరకు మురుగునీటి పారుదల వ్యవస్థ లేదు. ఎయిర్‌వాల్వ్‌లు, రీసైక్లింగ్ వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆ పరికరాలు ఏళ్ల తరబడి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఉద్యానవనాలు ఏర్పాటు చేస్తామని చెప్పినా దానికి స్థలమే చూపలేదు. రాజంపేటలోనూ ఇలాగే కనిపిస్తోంది. అక్కడ కేవలం 120 ఇళ్లు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తుండగా.. అందులోనూ అనేక లోపాలు కనిపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ పనులు ఆరంభం కాగా.. అందులోనూ నాణ్యతాలోపంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కడప నగర శివారులోనూ రాజీవ్ స్వగృహ స్థలం ఉండగా.. ఇక్కడ పనులు ఆరంభం కాలేదు. ఆ స్థలం కూడా ప్రస్తుతం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. లబ్ధిదారులు గోడు అటుంచితే.. అధికారులే ఆవేదన చెందాల్సిన దుస్థితి. కారణం.. ప్రస్తుతం ఇక్కడి స్వగృహ స్థలం అక్రమార్కుల పరమవుతోంది. దీనికి రాజకీయంగా కొందరు పెద్దలు వంతపాడుతుండటం.. జిల్లాలో ఈ పథకానికి సంబంధించి రెగ్యులర్ అధికారులు లేకపోవడం.. ఇన్‌ఛార్జిల పాలనలోనే నెట్టుకొస్తుండటం సమస్యగా మారింది.



ఇతని పేరు రామరాజు. స్వస్థలం రాయచోటి. ప్రస్తుతం చిన్నమండెం మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పదేళ్ల కిందట రాజీవ్ స్వగృహ కింద ఇంటి కోసం దరఖాస్తు చేశారు. రూ.11.20 లక్షలతో బేసిక్ కోటాలో ఇంటిని పొందేందుకు అన్ని ప్రక్రియలు పూర్తిచేశారు. బ్యాంకులో రుణం కూడి పొంది మొత్తం సొమ్మును చెల్లించేశారు. ఆయనకు ఇప్పటికీ ఇంటి పని పూర్తికాలేదు. అరకొరగా నిర్మించేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు. చిన్నపాటి వర్షానికే ఇల్లు ఉరుస్తోంది. చేసేది లేక మళ్లీ రూ.8 లక్షలు వ్యయం చేసి పైకప్పు మరమ్మతులు చేసుకున్నారు. అక్కడ తాగునీళ్లు లేవు. డ్రైనేజీ, రోడ్ల వసతి లేదు.

నిధులు లేవంటారు

-రవీంద్రబాబు, కమిటీ అధ్యక్షుడు



ప్రతిపైసా కూడబెట్టి ఇంటికోసం వెచ్చించాం. గూడు కల మాత్రం నెరవేరలేదు. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఇంటి నిర్మాణాలు పూర్తికాలేదు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. మేమే కమిటీగా ఏర్పడి ఉన్నంతలో వసతులు సమకూర్చుకునేందుకు కష్టపడుతున్నాం.

నిధులు లేక ఆలస్యం

-శివప్రసాద్, ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్, రాజీవ్ స్వగృహ

ప్రస్తుతం నిధుల సమస్య వెంటాడుతోంది. ఉన్నంతలో వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులనూ సమన్వయం చేసుకుంటూ నిర్మాణాల పూర్తికి కృషి చేస్తున్నాం. ఖాళీగా ఉన్న స్థలాలు, ప్లాట్లు వేలం వేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాం. లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

'నవరత్నాలను' ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తేనే రాజన్న రాజ్యం : వివేకా



మాట్లాడుతున్న వైకాపా జిల్లా సమన్వయకర్త వైఎస్ వివేకానందరెడ్డి



సమావేశానికి హాజరైన వార్డు కమిటీ సభ్యులు

కడప సంక్షేమం న్యూస్‌టుడే: వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ప్లీనరీ సమావేశాల్లో నవరత్నాలు పేరుతో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా సమన్వయకర్త వైఎస్ వివేకానందరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ గుర్తుగా.. జగనన్నకు తోడుగా.. నవరత్నాల సభ పేరుతో కడప నియోజవర్గం స్థాయి సమావేశాన్ని బుధవారం నగరంలోని ఆదిత్య కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అన్నివర్గాల వారి అభివృద్ధికి తోడ్పడేలా జగన్ నవరత్నాల పథకాలకు రూపకల్పన చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లలో వైకాపా గెలిచేందుకు ఈ పథకాలను ప్రజలకు వివరించాల్సి ఉందని చెప్పారు. అత్యధిక సీట్లను సాధిస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించవచ్చన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు. జిల్లాలో భారీ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అసంపూర్తి నీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేయచ్చన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే ఇవన్నీ సాధ్యమవుతాయన్నారు. కడప లోక్‌సభ సభ్యుడు అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.. తెదేపా చెబుతున్న రైతుల రుణమాఫీ పథకం ఒట్టి బూటకమన్నారు. పెట్టుబడి రాయితీ, రైతులకు చెల్లించాల్సిన వడ్డీలను మాత్రమే రుణమాఫీ కింద చెల్లించి కర్షకులను మోసగిస్తున్నారని విమర్శించారు. కడప ఎమ్మెల్యే అంజద్‌బాషా మాట్లాడుతూ తాను వైకాపా నుంచి బయటకు వెళుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. ప్రాణం ఉన్నంతవరకు తాను వైకాపాలోనే కొనసాగుతానని చెప్పారు. నగర మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా రూ.250 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆ నియోజకవర్గం అభివృద్ధికి రూ.1500 కోట్ల విలువైన పథకాలను ప్రకటించారని చెప్పారు. అధికార దుర్వినియోగంతో గెలిచిన గెలుపు ఒక గెలుపే కాదని ఆయన పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు నుంచి పార్టీ నాయకులు వార్డు స్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఆ పార్టీ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, నిత్యానందరెడ్డి, బోలా పద్మావతి, పాకా సురేష్, వలీఉల్లాహుస్సేన్, పులి సునిల్‌కుమార్, షఫీ, అల్తాఫ్, పత్తి రాజేశ్వరి, హరూన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలో అసమ్మతి రాగం!

(మొదటిపేజీ తరువాయి) పెడుతున్న తీరు విమర్శలకు తావిస్తోంది. నాయకుల మధ్య ఆధిపత్య పోరు పార్టీకి ఇబ్బందిగా మారుతోంది.

● ప్రస్తుతం బద్వేలులో పరిస్థితి పట్టుతప్పింది. ఇక్కడ జయరాములు, విజయమ్మ వర్గాల మధ్య వివాదం క్రమేణా వేడెక్కుతోంది. సమన్వయ కమిటీ సమావేశంలోనే ఓ వర్గం విమర్శలకు దిగింది. ఇక్కడ ఆధిపత్య సమస్య ప్రధాన కారణంగా మారింది. మూడు నెలల కిందటే ప్రభుత్వ పథకాల శంకుస్థాపనల సందర్భంలో వాడీవేడిగా మారడం.. ఇరువర్గాలు బాహాబాహీకి సిద్ధమవడం తెలిసిందే. దీనిపై అప్పట్లోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. పార్టీ అధిష్ఠానానికి ఆ విషయాన్ని నిఘావర్గాలు చేరవేయగా.. ఉన్నతవర్గాల సూచన మేరకు మిన్నకుండిపోయారన్నది పార్టీ వర్గాల నుంచే వ్యక్తమైన మాట. అలా స్తబ్ధుగా ఉన్న సమస్య మళ్లీ ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఓ వర్గం సమావేశం పెట్టి మరీ విమర్శలు చేయడం.. మరో వర్గం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇక్కడ రాజకీయ సమీకరణాలు జిల్లావ్యాప్తంగానూ చర్చనీయాంశమయ్యాయి. ప్రొద్దుటూరు, జమ్మలమడుగులోనూ కొద్దిరోజులుగా ఉన్న పరిస్థితులు పార్టీలో అంతర్గత లుకలుకలకు అద్దం పడుతున్నాయి. ఇక్కడ కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో సమస్య ఏర్పడింది. గృహనిర్మాణానికి సంబంధించి తాము చెప్పిన చోటే ఏర్పాటు చేయాలని కొందరు.. కాదని మరికొందరు.. పట్టుబట్టడంతో ఎటూ తేలకుండా ఉండిపోయింది. జమ్మలమడుగులో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్ష కుర్చీ కోసం ఇద్దరు నేతలు పోటీపడటం.. తమకంటే తమకేనంటూ పంతం పూనడం సమస్యను జటిలం చేస్తోంది. 'పులివెందుల'లోనూ పాగా వేయాలనేది అధిష్ఠానం ఉవ్విళ్లూరుతున్న క్రమంలో ప్రస్తుత పరిస్థితులు జిల్లాలో పార్టీ పునాదులకే గొడ్డలిపెట్టుగా మారుతున్నాయి. దీనిపై అధిష్ఠానం, అధినేత ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది!!

మత్తు వ్యాపారంలో మైదుకూరు వాసి

(మొదటిపేజీ తరువాయి) చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎంతమందికి విక్రయించారు, ఎవరెవరికి విక్రయించారనే వివరాలను పోలీసులు రాబడుతున్నారు. అతను చెప్పే వివరాలను ఆధారంగా దర్యాప్తును మరింత ముమ్మరం చేయనున్నారు. ఈ కేసు పురోగతిలో ఇతను కీలకంగా మారాడు. అతని నుంచి మత్తుమందును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

వీరనారీ.. సేద్యంలో విజయభేరి


సిరులు పండిస్తున్న రాళ్లనేల

దానిమ్మ సాగుతో ముందడుగు

ఆదర్శం వీరసుబ్బమ్మ 'సాగు'దారి

స్ఫూర్తి

ఈ సృష్టిలో.. జీవజాలం పునరుత్పత్తిలో భూదేవి తర్వాతి స్థానం స్త్రీదేవిదే. నేలతల్లి సహజ వనరుల నెలవు. మహిళ మానవ వనరుల కొలువు. అందుకే ఇద్దర్నీ అమ్మ అని పిలుస్తారు. ప్రతికూల పరిస్థితులకు భయపడకుండా ముందుకు సాగితే విజయం వెతుక్కుంటూ ముంగిట్లో వాలుతుందని నిరూపించారు ఓ సాధారణ మహిళ. గుండె నిబ్బరంతో గడ్డుకాలాన్ని ఎదురించి కుటుంబాన్ని గాడిలో పెట్టిందామే. కట్టుకున్నవాడు తనువు చాలించినా ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా చేసుకుని ముందుకు నడిచింది. ఒకవైపు కుటుంబ నావను సమర్థంగా నడిపిస్తూ మరోవైపు తనకిష్టమైన వ్యవసాయాన్ని భుజస్కంధాలపై వేసుకుని పొలంబాట పట్టారు ఆ నారీ. పట్టుదలే పెట్టుబడిగా రాళ్లనేలను తీర్చిదిద్ది.. పసిడిపంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు పాలెంపల్లి వీర సుబ్బమ్మ. కుటుంబ.. సేద్య రంగంలో తాను సాధించిన విజయాలను ఆమె వివరిస్తున్నారిలా..



తెగుళ్ల నివారణకు పురుగుమందు పిచికారీ చేస్తున్న వీర సుబ్బమ్మ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట మండలం రామచంద్రాపురం మా సొంతూరు. నాకిప్పుడు 50 ఏళ్ల వయస్సు. పొలమే నాకు ప్రాణపదం. తల్లిదండ్రులు నాగసుబ్బమ్మ, సుబ్బరామయ్య ఆచారి. అయిదో తరగతి చదువుకున్నా. చిన్నతనంలో నాన్న చేస్తున్న సేద్యం పనులను కళ్లరా చూశా. ఆ అనుభవం ఎన్నో పాఠాలను నేర్పింది. 1982లో మల్లంపేటకు చెందిన సమీప బంధువు సుబ్రమణ్యం ఆచారితో నాకు పెళ్లి చేశారు. 1983లో కుమార్తె నాగ రాజేశ్వరి జన్మించింది. ఆ మరుసటి సంవత్సరమే విధి చిన్నచూపు చూసింది. జీవితాంతం తోడునీడగా నిలవాల్సిన భర్త దూరమయ్యాడు. అనారోగ్యంతో మృతి చెందాడు. గుండెల నిండా దుఃఖం. ఏం చేయాలో దిక్కుతోచలేదు. కుటుంబాన్ని ఎలా నడిపించాలో పాలుపోలేదు. కష్టం, కన్నీరు మరింత వేదనకు గురి చేశాయి. రెండేళ్లు కాలం గడిచిపోయింది.

ఆదుకున్న కువైట్

కుటుంబాన్ని ఆర్థికంగా గట్టెక్కించే మార్గంపై ఆలోచన చేశా. అప్పుడు నాకు కనిపించిన ఆశాకిరణం కువైట్ ఒక్కటే. దీంతో వెంటనే కువైట్ వెళ్లాలని నిర్ణయం తీసుకున్నా. 1986 నుంచి 2003 వరకు అక్కడే ఉన్నా. అప్పుడప్పుడు సొంతూరికి వచ్చి వెళ్లేదాన్ని. ఒకవైపు భర్త లేదనే బాధను దిగమింగుకుని రెక్కల కష్టాన్ని నమ్ముకున్నా. ఎడారి దేశంలో కష్టించి సంపాదించిన సొమ్మును జాగ్రత్తగా దాచుకున్నా. కువైట్ ఆర్థికంగా ఎంతో ఆదుకుంది. నాకు నలుగురు సోదరులు. వారి ఆలనాపాలనా కూడా నాపైనే పడింది. వారు కూడా నా మాటకు కట్టుబడి ఉండేవారు. అంతా కలిసిమెలిసి ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నాం.

భూమిపై మమకారం

భూమితల్లి అంటే నాకు మమకారం. ప్రభుత్వ అధికారులు మూడు ఎకరాల డీకేటీ భూమి ఇచ్చారు. కంపచెట్లు, ముళ్ల పొదలు, రాళ్లు రప్పలు ఉన్న నేలను చూసి తొలుత భయపడ్డా. పుడమి పుత్రికగా గుర్తింపు పొందాలనే పట్టుదలను పెట్టుబడిగా చేసుకుని రంగంలోకి దిగా. సాగులోకి తీసుకొచ్చేందుకు ఎకరాకు రూ. 3 లక్షలకు పైగా ఖర్చు చేశా. చలమారెడ్డి చెరువు నుంచి ట్రాక్టర్లతో మట్టి తెప్పించి భూమిని సాగుకి అనువుగా మార్చా. వరి, బొప్పాయి, పసుపు వేశా. దానిమ్మ సాగుతో మంచి లాభం పొందవచ్చు అని తెలుసుకున్నా. నిరుడు అనంతపురం జిల్లా నుంచి మొక్కలు తెప్పించా. మూడెకరాల్లో నాటించా. ఏడాదికి పైగా అయింది. బిందుసేద్యంతో అనుసంధానం చేశా. సత్తువలు వేస్తున్నా. తెగుళ్లు సోకినా, పురుగులు ప్రబలినా వెంటనే మందులు తెప్పించి పిచికారి చేస్తున్నా. తోటలోనే రోజుకి ఆరేడు గంటలకుపైగా గడుపుతా. ఒకవైపు భర్త దూరమైనా ధైర్యంతో ముందడుగు వేశా. మొదట మహిళ ఏం సేద్యం చేస్తుందని అంతా ఎగతాళి చేశారు. అయినా ఏమాత్రం నిరుత్సాహ పడలేదు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న మాటలను నమ్మాను. అదే నన్ను ముందుకు నడిపించింది. పురుషులకు దీటుగా శ్రమిస్తా. దానిమ్మ చాలా సున్నితం. అందుకే కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా.



సాగులో దానిమ్మ తోట

మందులను కలుపుతున్న వీర సుబ్బమ్మ

పాడుతాం తియ్యగా.. కమ్మగా



గీతాలాపనలో రాణిస్తున్న స్నేహితురాళ్లు

పాట పాడితే బహుమతులు.. ప్రశంసలే

రాజంపేట, న్యూస్‌టుడే

కళారంగంలోకి అడుగుపెట్టిన ఆ చిన్నారులు గానాన్ని ఎంచుకున్నారు. మంచి గురువు వద్ద శిక్షణ పొందారు. ఇరువురూ ఒకేసారి పోటీల్లో అడుగుపెట్టారు. ఎక్కడ సంగీత పోటీలు జరిగినా ఇద్దరూ కలిసే వెళతారు. కొన్ని పాటలను కలిసే పాడుతారు. తమ గానమాధుర్యంతో శ్రోతలను ఓలలాడిస్తారు. ఒకరు మొదటి బహుమతిని అందుకుంటే మరొకరు ద్వితీయ స్థానంలో నిలుస్తారు. మరొక్కరికి అవకాశం ఇవ్వరు. ఇద్దరి మధ్య నెలకొన్ని ఆహ్లాదకరమైన పోటీ వారిలోని ప్రతిభకు మరింత పదునుపెడుతోంది. అసమాన గాత్ర విన్యాసంతో ప్రశంసలను అందుకుంటున్నారు.. సంధ్యావందన వేంకట ప్రసన్న శ్రుతి, అడ్డగంటి నాగసాయి ప్రణతి. వీరు ఎక్కడ శిక్షణ పొందారు.. ఎన్ని పోటీల్లో రాణించారు. వారి ఆశయమేంటో వారి మాటల్లోనే తెలుసుకుందాం.

పాట పాడుతున్న వేంకట ప్రసన్నశ్రుతి



బహుమతిని అందుకుంటున్న శ్రుతి

సంగీత విద్వాంసురాలు కావడమే లక్ష్యం..

నా పేరు సంధ్యావందన వేంకట ప్రసన్న శ్రుతి. తల్లిదండ్రులు పద్మజ, ఎస్. మోహన్‌కృష్ణారావు. చిన్నప్పటి నుంచి సంగీతమంటే మక్కువ. మంచి పాటలు వింటూ ఇలా మంచి గాయకురాలిని కావాలని కలలుగనేదాన్ని. దాన్ని సాకారం చేసుకునేందుకు సంగీత శిక్షకురాలు రాజేశ్వరి వద్ద శిక్షణకు వెళ్లాను. అక్కడ ఎన్నో మెలకువలు నేర్చుకున్నా. అదే సమయంలో నాతో పాటు ప్రణతి చేరింది. ఇద్దరం శ్రద్ధతో గాత్రాన్ని నేర్చుకున్నాం. ఎక్కడ పోటీలు జరిగినా ఇద్దరమూ కలిసే వెళ్లేవారం. బహుమతులు సాధించేవారం. కర్ణాటక సంగీతంలో గతేడాదిలో డిప్లొమా సర్టిఫికెట్ పొందాను. ఇప్పటికే సుమారు 35కి పైగా పోటీల్లో పాల్గొన్నా. ప్రతి పోటీలో బహుమతి తెచ్చుకున్నా.

● జవహర్ నవోదయలో 2011 డిసెంబరు 18న నిర్వహించిన జిల్లాస్థాయి సంగీత పాటల పోటీల్లో భక్తిరస విభాగంలో మొదటి బహుమతిని అందుకున్నా. 2012 మే 6న శిల్పారామంలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతిని అందుకున్నా. గతేడాది అక్టోబరు 25న అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన యువజనోత్సవాల్లో డివిజన్‌స్థాయిలో మొదటి బహుమతిని, జిల్లాస్థాయిలో కూడా మొదటి బహుమతిని అందుకున్నా. రాజంపేటలో కళాంజలి సాంస్కృతిక సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఈఏడాదిలో ఏఐటీఎస్‌లో నిర్వహించిన కేరిత-2017లో బహుమతిని అందుకున్నా. ఇలా చిన్నతనం నుంచి ఎన్నో బహుమతులను అందుకున్నా. భవిష్యత్తులో గొప్ప సంగీత విద్వాంసురాల్ని కావాలన్నదే నా ఆశయం. దాన్ని సాధించేందుకు సాధన చేస్తున్నా.

పాటలంటే మహా ఇష్టం..

నా పేరు అడ్డగంటి నాగసాయి ప్రణతి. తల్లిదండ్రులు నాగప్రసన్న లక్ష్మి, ఎ. సోమశేఖర్. ప్రస్తుతం నేను రాజంపేట అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో చదువుకుంటున్నా. నాకు చిన్న తనం నుంచే పాటలంటే మహా ఇష్టం. నా ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు సంగీతం నేర్చుకోమని ఓ శిక్షణ కేంద్రంలో చేర్పించారు. కొద్దిరోజులకే మానేయాల్సి వచ్చింది. తర్వాత సంగీత మాస్టర్ రాజేశ్వరి వద్ద మళ్లీ చేరాను. అక్కడ నా స్నేహితురాలు శ్రుతితో కలిసి ఇష్టంగా సంగీతం నేర్చుకున్నా. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు రాజంపేట, కడప, నందలూరు వంటి ప్రాంతాల్లో నిర్వహించిన డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇప్పటికే సుమారు 30కి పైగా పోటీల్లో పాల్గొన్నా. పదోతరగతి తర్వాత బయట వసతిగృహంలో ఉంటూ చదువుకోవాల్సి రావడంతో సంగీతంపై దృష్టి సారించలేకపోయాం. ఇప్పుడు నేను శ్రుతి ఇద్దరం ఒకే కళాశాలలో ఇంజినీరింగ్‌లో చేరాం. గతేడాది నుంచి డివిజన్, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి బహుమతులను అందుకున్నా. మంచి గాయకురాలిగా ఉన్నత స్థితి చేరాలన్నదే నా ఆశయం. ఇందుకోసం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాను.

● 2011 డిసెంబర్ 18న జవహర్ నవోదయలో నిర్వహించిన జిల్లాస్థాయి సంగీత పోటీల్లో మొదటి బహుమతిని అందుకున్నా. 2013 మే 26న కళాంజలి సాంస్కృతిక సంస్థ రాజంపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో భక్తి విభాగంలో ద్వితీయ బహుతిని, జానపద విభాగంలో ప్రోత్సాహక బహుమతిని, సినిమా పాటల పోటీల విభాగంలో తృతీయ బహుమతిని అందుకున్నా. అదే సంవత్సరం జులై 7న కమ్మూ ప్రజా నాట్యమండలి నిర్వహించిన జిల్లాస్థాయి పాటల పోటీల్లో సినిమా పాటల విభాగంలో మొదటి బహుమతిని అందుకున్నా. గతేడాది అక్టోబరు 25న అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో సోలో పాటల పోటీలో ద్వితీయ బహుమతిని అందుకున్నా. ఈఏడాది మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతిని అందుకున్నా. ఇవే కాకుండా చిన్నతనం నుంచి ఎన్నో పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్నాను.



బహుమతిని అందుకుంటున్న ప్రణతి



పాట పాడుతున్న నాగసాయి ప్రణతి

త్యాగధనుల స్ఫూర్తి.. నాగిరెడ్డిపల్లె కీర్తి



దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు పోరాటం చేసిన త్యాగధనులు.. స్వాతంత్ర్యానంతరం దేశాభివృద్ధికి కృషిచేసిన మహనీయులు ఎందరో. పాఠశాలల్లో కొందరి గురించి చదువుకుంటాం. తర్వాత వారి త్యాగాలు.. కృషి.. ఆదర్శాలను మర్చిపోతాం. ఇక బడికెళ్లని వారికి వారి గురించి తెలిసే అవకాశమే ఉండదు. నేటి ఆంగ్లమాధ్యమ విద్యా విధానంలో జాతి సమైక్యతకు కృషి సల్పిన వారి గురించిన పాఠాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. దీనివల్ల భావితరాలకు దేశనాయకుల గురించి తెలిసే అవకాశం తగ్గిపోతోంది. ఆ పరిస్థితి రాకూడదు. ఆ మహనీయుల త్యాగాలు.. వారి స్ఫూర్తి నిత్యం కళ్ల ముందు మెదులుతూ.. ప్రేరణగా నిలవాలని భావించారు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీ సర్పంచిగా పనిచేసిన భూమన్ శివశంకరరెడ్డి. పంచాయతీ పరిధిలోని ప్రతి వీధికి ఒక స్ఫూర్తిప్రదాత పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇలా 2006- 2011 మధ్య కాలంలో 25 మంది దేశనాయకులు, ప్రముఖ రచయితల పేర్లను పెట్టి.. ఆయా వీధుల ప్రవేశంలో నామఫలకాలను ఏర్పాటు చేశారు.



నాగిరెడ్డిపల్లె వీధుల్లో దేశ నాయకుల పేర్లతో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు









మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజి సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, లాల్ బహదూర్ శాస్త్రి, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సర్వేపల్లి రాధాకృష్ణ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, బాలగంగాధర్ తిలక్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఛత్రపతి శివాజీ, శ్రీకృష్ణదేవరాయలు, రవీంద్రనాథ్ ఠాగూర్, మహ్మద్ ఇక్బాల్, శంకరంబాడి సుందరాచారి, పొట్టిశ్రీరాములు, గురజాడ అప్పారావు, పింగళివెంకయ్య, స్వామి వివేకానంద, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, బకీం చంద్రచటర్జీ, ఎన్.టి.ఆర్.నగర్‌తో పాటు ఆలయాలున్న ప్రాంతాల్లో పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వీధి, శ్రీరామ నగర్, వినాయకవీధి, జామియా మసీదు వీధి, ఇస్మాయిల్ వీధి తదితర నేతల పేర్లతో వీధులను ఏర్పాటు చేశారు. దీనివల్ల చిరస్మరణీయుల త్యాగాలు, వారి స్ఫూర్తి నిత్యం మదిలో మెదులుతుంటాయని మాజీ సర్పంచి భూమన్ శివశంకర రెడ్డి చెబుతున్నారు. మాజీ సర్పంచి స్ఫూర్తిని కొనసాగిస్తూ.. పంచాయతీ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్ రహదారిలో నిర్మిస్తున్న డివైడర్‌పై జాతిని నడిపిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రస్తుత సర్పంచి సమ్మెట శివప్రసాద్ తెలిపారు.

- నందలూరు, న్యూస్‌టుడే

మీకు తెలుసా?

వేలితో ఊపితే ఊగే రాతిగుండు

ఒక బండపై నిలిచిన భారీ రాతిగుండు. దూరం నుంచి చూస్తే వామ్మో అనిపిస్తుంది. ఎంతమంది కలిసినా కదపలేం అనిపిస్తుంది. అలాంటిది దగ్గరికెళ్లి వేలితో నెట్టినా ఊగుతుంది. అందుకే దీన్ని ఊగుడుగుండు అని పిలుస్తారు. ఈ విచిత్రమైన గుండు తొండూరు మండలంలోని భద్రంపల్లె గ్రామానికి తూర్పున నల్లగుట్టపై ఉన్న తిరుమలనాథస్వామి ఆలయం చెంత ఉంది. దాదాపు 250 సంవత్సరాల క్రితం పూర్వీకులు ఈ ఆలయం నిర్మించినట్లు పెద్దలు చెబుతారు. ఈ నల్లగుట్టనే ఊగుడు గుండు గుట్ట అని కూడా పిలుస్తారు. తిరుమల నాథుని ఆలయ ప్రాంగణంలో అయిదు టన్నులకుపైగా బరువు కలిగిన పెద్ద గుండు ఉంది. దీన్ని చేతి చూపుడు వేలితో కదిలించవచ్చు. ఈ గుండకు కింద ఉన్న బండకు మధ్య వక్కను ఉంచి వేలితో గుండును ఊపితే వక్క పొడి పొడి అయిపోతుందని స్థానికులు చెబుతారు. ఈ విచిత్రం చూసేందుకు పెద్దసంఖ్యలో భక్తులు వస్తుంటారు. - తొండూరు న్యూస్‌టుడే



ఊగుడుగుండు ఇదే

సాహితీ మెరుపు.. షరీఫ్!



కథలే ప్రాణం.. తెలుగుభాషా వికాసమే ఆశయం

కేంద్ర, రాష్ట్ర అవార్డులు ఆయన సొంతం





తమ కుటుంబమే కాదు బంధువుల ఇళ్లలో సైతం చదువుకున్న వారే లేరు. కనీసం తమ బిడ్డలకైనా మంచి చదువు ఉండాలని ఓ తండ్రి తపించారు. అనుకున్నట్లే కుమారుడిని బాగా చదివించారు. ఆ పిల్లాడు పెరిగి పెద్దయ్యాక తండ్రి కలలు నెరవేర్చేదిశగా అడుగులేశారు. తెలుగుభాషపై ఎనలేని మమకారాన్ని పెంచుకున్నారు. కథలే లోకంగా.. సాహిత్యమే ఊపిరిగా ముందుకు కదిలారు. చిన్ననాటి సాహిత్యంతో చెలిమి చేశారు. క్రమంగా కథలు రాయడం అలవర్చుకున్నారు. అదే ఆయనకు జాతీయస్థాయిలో పేరు తెచ్చింది.. ఆ యువకుడే వేంపల్లె షరీఫ్. ఊరి పేరునే ఇంటి పేరుగా మార్చుకొని రెండు దశాబ్దాలుగా తెలుగుభాష ఉన్నతికి కృషి చేస్తున్నారు. ఈ పరంపరలో ఆయన ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కారంతో పాటు మరెన్నో రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకున్నారు. తాజాగా తెలుగుభాష అభ్యున్నతికి షరీఫ్ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గిడుగు రామమూర్తి భాష సాహిత్య పురస్కారానికి ఎంపికచేసింది. ఈనెల 29న అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.

వేంపల్లె, న్యూస్‌టుడే

కష్టాల్లోనూ కథలు రాయడమే వ్యాపకం

వేంపల్లె పుల్లయ్యతోటకు చెందిన నూర్జహాన్, రాజాసాహెబ్ దంపతుల మూడో సంతానం షరీఫ్. పేదరికంలో ఉన్నా కథలు, సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. స్థానికంగా ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు. ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రైవేటుగా డిగ్రీ చదువు పూర్తి చేశారు. వేంపల్లె ఎస్టీడీ కేంద్రంలో బాయ్‌గా చేరారు. కొంతకాలం వేంపల్లె ఏఎన్ఎల్ సర్వీసులో పని చేశారు. మరికొంత కాలం ఇక్కడే అరటిపండ్లు అమ్మారు. తర్వాత ప్రొద్దుటూరు వెళ్లి తన మేనమామ దగ్గర ఉండి ఆటో కూడా నడిపారు. జీవనం కోసం ఏం చేసినా చదువును నిర్లక్ష్యం చేయలేదు. పుస్తకాలు చదవడం కథలు రాయడం కొనసాగించారు. డిగ్రీ తర్వాత ఈయన జర్నలిజం వృత్తిలోకి ప్రవేశించారు. హైదరాబాద్ వెళ్లి వివిధ దినపత్రికల్లో, టీవీల్లో జర్నలిస్టుగా పనిచేశారు. న్యూస్‌రీడర్‌గానూ పేరుగాంచారు. హైదరాబాద్ ఆలిండియా రేడియోలో వ్యాఖ్యాతగా సేవలందించారు. ప్రస్తుతం సర్వశిక్ష అభియాన్‌లో మీడియా సలహాదారుగా పనిచేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆడపిల్లల కోసం నడుపుతున్న 'కస్తూరి' ద్వైమాసిక పత్రికకు కార్యనిర్వాహక సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు.

● ఉద్యోగం కోసం వేంపల్లెకు వదిలేసి హైదరాబాద్‌కు వెళ్లాక ఊరి పేరుతోనే గుర్తింపు వచ్చింది. దీంతో వేంపల్లెనే ఇంటి పేరుగా మార్చుకొని రచనలు చేపట్టారు. 2003లో ఈయన రాసిన 'జీపొచ్చింది' కథకు మంచి ప్రాచుర్యం వచ్చింది. ఆ తర్వాత రజాక్‌మియా సేద్యం, రూపాయి కోడిపిల్ల, పలక- పండగ వంటి కథలు రాశారు. 2017 మే 18న శుక్రవారం రోజు హైదరాబాద్‌లోని మక్కా మసీదులో జరిగిన బాంబు పేలుడు ఘటన షరీఫ్‌ను తీవ్రంగా కలసివేసింది. ఈ ఘటనపై రాసిన జుమ్మా కథ ప్రజాస్వామ్య వాదులను, పౌరహక్కుల నేతలను, లౌకిక భావాజాలం కలిగిన పాఠకులను తీవ్రంగా కదిలించింది. ఇప్పటికే ఈ కథ ఎనిమిది భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఈ కథల సంకలనానికే 2012లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం వరించింది. మరో కథా సంకలనం 'టోపీ జబ్బార్'ను ఇటీవలే ఆవిష్కరించారు.



సీఎం చంద్రబాబు నుంచి గిడుగు భాష సాహిత్య పురస్కారాన్ని మంగళవారం విజయవాడలో అందుకుంటున్న వేంపల్లె షరీఫ్

పురస్కారాలే పురస్కారాలు

షరీఫ్ కథలు వివిధ భాషల్లోకి అనువాదం అవ్వడంతో పాటు పలు ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు వరించాయి. జాతీయస్థాయిలో కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కారం, రాష్ట్రస్థాయిలో విమలశాంతి సాహిత్య పురస్కారం (అనంతపురం), కడపలో డాక్టర్ కవిత స్మారక సాహిత్య పురస్కారం, తిరుపతిలో కొలకలూరి భగీరథీ కథా పురస్కారం, రచన పత్రిక ద్వారా కథ పీఠం సాహిత్య పురస్కారం, విశాఖపట్నంలో అక్షర గోదావరి కథా సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. రెండు దశాబ్దాలుగా సాగించిన సాహితీ సేవకుగాను ఈనెల 29న అమరావతిలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా గిడుగు రామమూర్తి భాషా సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు.

భాషకు మతం లేదు

తెలుగుకే కాదు ఏ భాషకూ కులం, మతం, వర్గం లేదు. ఈ విషయం తెలియక చాలామంది భాషకు కూడా రకరకాల జాడ్యాలు అంటిస్తున్నారు. ముస్లింలకు చాలామంది తెలుగు రాదని ఎగతాళి చేస్తుంటారు. ఇది చాలా తప్పు. ఆంధ్రప్రదేశ్ ముస్లింలకు ఈ విషయంలో పూర్తి మినహాయింపు ఉంది. ముఖ్యంగా రాయలసీమలోని ముస్లింలు తెలుగుభాషా ప్రావీణ్యంలో ఎంతో దిట్టలు. ఇక్కడ పుట్టిన ఎందరో తెలుగుభాషకు ఎనలేని సేవ చేశారు. కడప మాండలికంలో రాయలసీమ ముస్లింల జీవితాలను కథలుగా రాసినందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా పురస్కారం అందుకున్నా.

- వేంపల్లె షరీఫ్, కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత

వైద్యసేవలను మరింత విస్తరించాలి

ప్రొద్దుటూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం వైద్య పరంగా వివిధ పథకాలను ప్రవేశ పెట్టి వారి అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని, వాటిని విస్త రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టరు, జిల్లా పరిశీలకురాలు డాక్టర్ ఉమాదేవి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు మండలంలోని కల్లూరు, ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రిని ఆమె పరిశీలిం చారు. ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి వైద్యం అందుతోంది, అవసరమైన సదుపాయాలు ఆసుపత్రుల్లో ఉన్నాయా, వైద్యులు, సిబ్బంది పనితీరు, పరికరాల కొరత ఏమైనా ఉందా తదితర అంశాలపై ఆమె ఆరా తీశారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మొదట తనిఖీ చేసిన ఆమె సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం పట్టణంలోని జిల్లా ఆసు పత్రిలో ఆమె పర్యటించారు. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సిటీ స్కాన్, డయాలసిస్, ఎక్స్‌రే విభాగం, కంటి వైద్య పరికరం వంటివి రోగులకు అందుబా టులో ఉన్నాయని పర్యవేక్షకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ జేడీ ఉమాదేవికి వివరించారు. ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవలు అందించడం వల్లే దాతలు పరికరాలను సమకూర్చడానికి ముందుకు వస్తున్నారన్నారు. మరిన్ని సౌకర్యాలను అందుబా టులోకి తెచ్చి రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే ధ్యేయంగా కృషి చేయాలని వైద్యులకు ఆమె సూచించారు. ఏఆర్టీ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న సేవలపై ఆమె సంతృప్తి చెందారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యరంగయ్య, డీపీఎంవో భాస్కర్, ఆసుపత్రి పర్యవేక్ష ణాధికారి డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ మునిరామప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కల్లూరులో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జేడీ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందో బ్రహ్మ రిపీట్

01:15 డిజె రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందో బ్రహ్మ

10:15 డిజె

10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).

★ విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాటినీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00:** బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్‌డ్ క్యూసైన్)** – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కొల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. పక్షుల బారినుంచి పంటలను కాపాడుకునే మార్గాలు
2. ప్రస్తుత వర్షాలకు పత్తి పంటలో యాజమాన్యం
3. మునగ సాగు విధానం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ETV ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. వరిలో ఎలుకల నష్టం అపారం నియంత్రణ కాక బోరుమంటున్న ప.గో.రైతులు
2. 'ఈ క్రాప్' నమోదుపై సర్కార్ ప్రత్యేక దృష్టి పాడుపు మహిళలతో సేవలు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వేరుశనగలో తెగుళ్ల నివారణ

వేరుసెనగ పైరును ఆశించి నష్ట పరుస్తున్న తెగుళ్లు, వాటి నివారణ చర్యలను సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ శివకుమార్ వివరించారు.

శిలీంద్ర తెగుళ్లయిన ఆకుమచ్చ తెగులు, తుప్పు తెగులు గాలి ద్వారా వ్యాపిస్తాయి. వైరస్ వల్ల వచ్చే మొవ్వుకుళ్లు, కాండంకుళ్లు, తెగుళ్లు తామర పురుగుల ద్వారా వ్యాపిస్తాయి.



ఆకుపై తుప్పు మచ్చలు

తిక్కా ఆకుమచ్చ: ఇందులో రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లను గమనించవచ్చు. ఈ తెగులు సెర్కోస్పోరా శిలీంద్రం వల్ల కలుగుతుంది. త్వరగా వచ్చే ఆకుమచ్చ తెగులు మచ్చలు కొంచెం గుండ్రంగా ఉండి ఆకు పైభాగాన ముదురు గోధుమరంగు కలిగి ఉంటాయి. ఆలస్యంగా వచ్చే ఆకుమచ్చ తెగులు మచ్చలు చిన్నగా, గుండ్రంగా ఉండి, ఆకు అడుగు భాగాన నల్లని రంగు కలిగి ఉంటాయి. ఆకమచ్చ తెగులు వల్ల ఆకు రాలిపోయి దిగుబడి బాగా తగ్గిపోతుంది. మచ్చలు, ఆకులు, కాండం, కొమ్మలు, ఊడల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి. నివారణకు మంచి విత్తనాన్ని ఎన్నుకుని విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. సజ్జ, మొక్కజొన్న, వరిపైర్లతో పంటమార్పిడి చేయాలి. ఆకులపై మచ్చలను గమనించిన వెంటనే 400 గ్రాములు క్లోరోథలోనిల్ లేదా 400 మి.లీ. హెక్సాకొనజోల్‌ను 200 లీ. నీటిలో కలిపి ఎకరా పైరుపై పిచికారి చేయాలి. తెగులును తట్టుకునే రకాలైన అభయ, వేమన, జేసీజీ-88 వంటి రకాలను సాగు చేయాలి.

తుప్పు మచ్చలు: దీన్నే కుంకుమ తెగులు అంటారు. ఈ తెగులు రబీలో అధికంగా ఆశిస్తుంది. ఆకుల అడుగు భాగంలో ఇటుకరంగు గల చిన్న పొక్కులు ఏర్పడతాయి. ఇదే ఈ తెగులు ముఖ్య లక్షణం. ఆకు పైభాగంలో పసుపురంగు మచ్చలు కనబడుతాయి. తెగులు ఉధృతి అధికమైనప్పుడు మొక్క అన్ని భాగాలపై పొక్కులు కనబడుతాయి. దీని నివారణకు 400 గ్రాములు క్లోరోథలోనిల్ లేదా 400 గ్రాములు ట్రయిడిమార్ఫ్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరం పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పత్తిలో సస్యరక్షణ చర్యలు

రాష్ట్రంలో పత్తిని అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పంట దిగుబడులను ప్రభావితం చేసే చీడపీడలను సకాలంలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటిస్తేనే ఆశించిన లాభాలు వస్తాయని వ్యవసాయ సహాయ సంచాలకుడు తోట శ్రీనివాసరావు తెలిపారు.

బ్యాక్టీరియా నల్లమచ్చల తెగులు: ఈ తెగులు మొక్క వివిధ దశలలో వివిధ రూపాలలో కన్పిస్తుంది. ముందుగా ఆకులపై కోణాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఈనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతి ఎక్కువైతే కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారి ఎండిపోతాయి. దీన్నే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. ఈ తెగులు పూలకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వం చెందకుండానే పండి రాలిపోతాయి.

నివారణ చర్యలు: తెగులు సోకిన మొక్కల భాగాలను తీసి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌తో విత్తన శుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3, 4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీటర్ల నీటికి పోషామైసిన్ లేదా ప్లాంటామైసిన్ 1 గ్రా. కాపరాక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు అన్ని దశల్లో కనపడుతుంది. అర్ధంతరంగా మొక్క ఎండిపోవడం ఈ తెగులు లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు సోకిన మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. మొక్కలోని అన్ని భాగాలు పైనుంచి కిందకు వాడిపోయి వేలాడుతూ ఉంటాయి. తెగులు సోకిన మొక్కలను తేలికగా పీకేయవచ్చు. ఎదిగిన మొక్కలు వాడిపోయి పసుపుబారి రాలిపోతాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి పాటించాలి. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 2 గ్రాములు కార్బండిజమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపరాక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సిఫార్సు మేరకు పొటాష్ ఎరువులు వేయాలి.

వడలు తెగులు: ఈ తెగులు పత్తి అన్ని దశల్లో కన్పిస్తుంది. ఎదిగిన మొక్కలలో పుష్పించే దశలో ఈ తెగులు ఎక్కువగా ఉంటుంది. తెగులు సోకిన మొక్కలు ఆకులు వాడిపోయి, ఈనెల మధ్య భాగం పసుపురంగుకు మారుతుంది. ఆ తర్వాత ఎర్రబారుతుంది. కాండాన్ని చీల్చి చూస్తే నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి చేయాలి. తెగులు సోకిన మొక్కలను పీకేయాలి. సిఫారసు చేసిన మోతాదులో పొటాష్ ఎరువులను వాడాలి. కాపరాక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ తడపాలి.

ఇక పక్కాగా లెక్క

'ఉపాధి' పనుల వివరాలన్నీ దస్త్రాల్లో..

గ్రామ, మండల స్థాయిల్లో నిర్వహణ

కార్యదర్శులు, ఎంపీడీవోలూ బాధ్యులే..


ఎర్రగుంట్ల మండలంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రూ. కోట్ల ప్రజాధనంతో చేపడుతున్న ఉపాధిహామీ పనుల్లో పారదర్శకత, పర్యవేక్షణ కొరవడుతోంది. యేటా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల్లో అక్రమాలు బయటపడుతున్నా వెలుగులోకి రాని అక్రమాలు అనేకం ఉంటున్నాయి. దీనికి కారణం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వివరాలు ఎవరికీ తెలియక పోవడమే. ఈ పథకం ద్వారా పనులు జరుగుతున్నా తమది కాదులే అన్న రీతిలో కొన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో ఈ పథకం కింద పనులు జరుగుతున్నా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి అటువైపు వెళ్లి చూడడం లేదు. పనులను పర్యవేక్షించాల్సిన ఎంపీడీవోలు క్షేత్రసిబ్బంది సిద్ధంచేసిన దస్త్రాలపై సంతకాలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి పరిస్థితి భవిష్యత్తులో లేకుండా కేంద్రప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి ప్రతి పని వివరాలను దస్త్రాల్లో(రిజిస్టర్లలో) నమోదు చేయాలని ఆదేశించింది.

గ్రామస్థాయిలో 7 రిజిస్టర్లు : ఉపాధిహామీ పథకానికి సంబంధించి గ్రామంలో చేపట్టిన పనులు, చేయనున్న పనులకు సంబంధించి 7 రిజిస్టర్లు విధిగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలోనే ఇది సాగాలి. ఇందుకోసం ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకుడిని గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీచేసింది. దీనిపై జిల్లా నీటియాజమాన్య సంస్థ అధికారులు కార్యదర్శులు, ఎంపీడీవోలతో దస్త్రాలపై చర్చిస్తున్నారు.

ఫిర్యాదులపై చర్యలకు దస్త్రం ; ఉపాధి పనులపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. కూలిడబ్బు రావడంలేదని, కొలతలు సక్రమంగా తీయడంలేదని, మస్టర్లు వేయడంలేదని, పనిచేసే చోట సదుపాయాలు కల్పించడంలేదనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తుంటాయి. వీటిపై అధికారులు విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నారనే వివరాలను తెలియజేసే ప్రత్యేక రిజస్టరును నిర్వహించాలి. ఇకపై గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో చేసే పనులు, చేపట్టే పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శికి తెలిసి ఉండాలి. లేకుంటే కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు. ఆ గ్రామంలో ఉపాధి పనులను విధిగా పరిశీలించి నివేదిక సమర్పించాలి. ఉపాధి హామీ పథకంలో లోపాలు ఏం జరిగినా కార్యదర్శి, ఎంపీడీవోలను బాధ్యులను చేయనున్నారు.

మన జిల్లా వివరాలు

పంచాయతీలు	-	790
మండలాలు+	-	50
ఉపాధి కూలీలు	-	52,348 మంది
జాబ్‌కార్డులు కలిగిన వారు	-	5.64 లక్షలు

దస్త్రాల్లో నమోదు చేయాల్సిన అంశాలివే..

- 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ ఉపాధి పథకంలో చేసిన పనులు, పనుల్లోకి వచ్చిన కూలీలు, వారికి చెల్లించిన వేతనాలు, మెటీరియల్ కాంపొనెంట్ కింద పంచాయతీలకు లభించిన నిధులు, ఆ నిధులతో చేపట్టిన పనుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాల్సి ఉంటుంది.
- ఉద్యోగులు పుస్తకాల్లో రిజిస్టర్లు నిర్వహించడంతోపాటు కంప్యూటరీకరణ కూడా చేయాలి.
- జాబ్‌కార్డుదారుల వివరాలను నమోదుచేసి ఏ పనులు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే వివరాలను నమోదుచేయాలి.
- మండలస్థాయిలో రిజిస్టర్లను ఎంపీడీవోల అధ్వర్యంలో నిర్వహించాలి.
- ప్రతి మూడు నెలలకు ఓసారి ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలి.
- కూలీల హాజరు, వారికి వేతనాల చెల్లింపులు, ఆయా గ్రామాల్లో చేసిన పనులు, నాణ్యతకు సంబంధించి వివరాలు నమోదుచేయాలి.
- సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో స్థానిక ప్రజలు లేవనెత్తిన అంశాలు రాయాలి.
- పథకంలో అమలులో అధికారులు, ఉద్యోగులపై చేసిన ఆరోపణలకు సంబంధించి సమగ్ర సమాచారం నమోదుచేయాలి.

ప్రత్యేక దస్త్రాలు నిర్వహించాలి



ఉపాధిహామీకి సంబంధించి పంచాయతీల్లో ప్రత్యేక దస్త్రాలు నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం దస్త్రాల్లో అన్ని వివరాలు పక్కాగా ఉండాలి. దస్త్రాల తయారీపై మండల, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాట్లాడి కార్యరూపంలోకి తీసుకొచ్చాం. దాదాపుగా దస్త్రాలను పూర్తిచేయించాం. వీటితోపాటు సమాచార బోర్డులను నిర్దేశించిన ప్రదేశాల్లో ఏర్పాటుచేయాలని సూచించాం.

- మొగిలిచెండు సురేష్, డ్వామా అదనపు సంచాలకుడు

పల్లెనిద్రలో నిండు గర్భిణి


గదిలో సమస్యలను అడుగుతున్న తహసీల్దారు మహబూబ్‌చాంద్

జిల్లా సచివాలయం, సిద్దవటం, న్యూస్‌టుడే : పల్లెనిద్ర కార్యక్రమంతో నిరుపేదలను మేల్కొలిపేలా అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. కలెక్టర్ నుంచి మండల అధికారుల వరకు అందరు పల్లెబాట పడుతున్నారు. గ్రామీణుల సమస్యలు ఆలకిస్తున్నారు. ఇందులోభాగంగా సిద్దవటం మండలంలోని రామస్వామిపల్లెలో తహసీల్దారు మహబూబ్‌చాంద్ నేతృత్వంలో పలువురు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాన రహదారికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న రామస్వామి పల్లెలో బుధవారం రాత్రి తహసీల్దారు పల్లెనిద్రకు ఉపక్రమించారు. ఇందులో ప్రత్యేకత ఏముందంటారా.. తహసీల్దారు మహబూబ్‌చాంద్ ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణి. అయినా ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో అధికారులు ఎప్పుడూ ముందుండాలని సిబ్బందికి చెప్పడమే కాకుండా చేసి చూపించాలన్న పట్టుదలతో ఆమె పల్లెనిద్రకు ఉపక్రమించారు. మొదట గ్రామంలో పర్యటించి స్థానిక మహిళలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. నిండు గర్భిణి అయినా తమ సమస్యలు తెలుసుకునేందుకు తహసీల్దారు పల్లెనిద్రం చేయడంపై గ్రామ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలంతా ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు.

ఊపందుకున్న ఉక్కు దీక్షలు

- అంబేడ్కర్ కూడలిలో 24 గంటల దీక్ష
- కోటిరెడ్డి కూడలిలో 55వ రోజుకు ఆందోళన

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. ఇప్పటికే కోటిరెడ్డి కూడలిలో రాకపా ఆధ్వర్యంలో ఉక్కు దీక్షలు నిర్వహిస్తున్నారు. బుధవారం కడపలోని అంబేడ్కర్ కూడలిలో సీఐటీయూ, భావిస, డీవైఎఫ్ఐ, ఆర్డీఎఫ్ ఆధ్వర్యంలో 24 గంటల ఉక్కు దీక్షలను నిర్వహించారు. ఈ దీక్షలను ప్రారంభించిన భాకమా రాష్ట్ర కమిటీ నాయకులు నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సమయంలో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ ఊసేలేదని అన్నారు. రాయలసీమ కరవుతో, ఆత్మహత్యలతో, వలసలతో అల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెదేపా, భాజపా హామీ ఇచ్చారని, హామీని అమలు చేయడంలో తాత్సారం చేయడం, ప్రజలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య తీరడమే కాకుండా, రాయలసీమ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయని చెప్పారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేంత వరకు భాకమా ఉద్యమాలను నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మనోహర్, పుల్లయ్య, లక్ష్మిదేవి, భాకమా, డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


దీక్షను ప్రారంభించి మాట్లాడుతున్న భాకమా రాష్ట్ర కమిటీ నాయకులు నారాయణ


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న తయ్యాబ్ పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ ఆజామ్

మూడు నెలల్లోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు

రాష్ట్ర విభజన అనంతరం మూడు నెలల్లోనే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని 13వ షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాయి. మూడేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడం దారుణమని తయ్యాబ్ పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ ఆజామ్ అన్నారు. కోటిరెడ్డి కూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు బుధవారంతో 55వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో గీతాంజలి నర్సింగ్ కళాశాల విద్యార్థులు కూర్చున్నారు. దీక్షలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్య, వైద్యం, ఉపాధికి రాయలసీమ ప్రాంత ప్రజలు ఆమడదూరంలో ఉన్నారని చెప్పారు. ఒక పూట తిండి ఉంటే మరోపూట పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర కరవుతో అల్లాడుతున్న వెనుకబడిన ప్రాంతాన్ని విస్మరించడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడపపై, రాయలసీమపై వివక్ష చూపిస్తూ వెలితే యువత చెడుమార్గాల్లో వెలతారని, సమాజంలో జరిగే సంఘటనలకు ప్రభుత్వాలే సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీమ పౌరుషాన్ని చవిచూస్తారని అన్నారు. కార్యక్రమంలో శేఖర్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

Tips to tap good score...

Junior Inter STUDY PLAN

Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* **(Cockroach)**

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ఉద్యోగాలు Jobs

రైట్స్ లిమిటెడ్

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: ఇంజినీర్: మెకానికల్ - 8, ఎలక్ట్రికల్ - 13.

అర్హత: మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 31 సంవత్సరాలకు మించకూడదు.

చివరి తేదీ: *21 సెప్టెంబరు*

వెబ్‌సైట్: **www.rites.com**

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు


భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.


ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- **డి. శ్రీలత,** హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

- **మా.శ్రీ. రాజు,** పాల్వంచ


చిలిపి ప్రశ్న


తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


- **ఆర్. శ్యామల,** హైదరాబాద్

కవలలేరి?


a 

b 

c 

d 

దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

1							
2							
3							
4							
5							
6							

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద



జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

వరిసాగులో మెలకువలు పాటించాలి

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: వరిపంట సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించాలని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఠాగూర్‌నాయక్ అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ కడప డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రన్న రైతు క్షేత్రం కింద రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేశారు. ఉక్కాయపల్లెకు చెందిన రైతులు పది మందికి వేప చెక్క, వేప నూనె, బోరాన్, పీఎస్‌బీ, జింక్ సల్ఫేట్ అందచేశారు. రైతులు వరిపంటలో కాలి బాటలు తీయాలన్నారు. అధికారులు సూచించిన పద్ధతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో కడప సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయధికారి రామకృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న అగ్రికల్చర్ జేడీ ఠాగూర్‌నాయక్ చిత్రంలో ఏడీ నరసింహారెడ్డి, తదితరులు

కుందూనదిలో తగ్గిన వరద ప్రవాహం

మైదుకూరు, న్యూస్‌టుడే : కుందూనదిలో వరద ప్రవాహం గణనీయంగా తగ్గింది. చాపాడు వంతెన వద్ద నదిలో ప్రవాహం కొద్దిగా కనిపిస్తోంది. కర్నూలు జిల్లాలో వర్షాలు లేక నదిలో వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఈనెల 24న రాత్రి కురిసిన భారీ వర్షంతో నదిలో వరద ప్రవాహం పోటెత్తింది. కర్నూలు, కడప జిల్లాల సరిహద్దులోని రాజోలి ఆనకట్ట వద్ద ఈనెల 25న 15,418 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా అదేరోజు సాయంత్రానికి 5,936 క్యూసెక్కులకు పడిపోయింది. 26న 3 వేలు, 27న 6,373, 28న 3 వేలు, 29న 3,694, బుధవారం ఉదయం 1,872, సాయంత్రానికి 1,584 క్యూసెక్కులకు ప్రవాహం పడిపోయింది.



చాపాడు వంతెన వద్ద కుందూనదిలో స్వల్పంగా ప్రవహిస్తున్న నీరు

జాతీయస్థాయి శిక్షణకు ఉపాధ్యాయుల ఎంపిక

వేంపల్లె, న్యూస్‌టుడే: జాతీయస్థాయి శిక్షణ సదస్సుకు జిల్లాకు చెందిన ముగ్గురు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్ సీసీఆర్‌టీ కేంద్రంలో నిర్వహించే ఈ సదస్సుకు వేంపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు ఏకే ఇబ్రహీం, ప్రొద్దుటూరుకు చెందిన కె.మురళీకృష్ణ, పెద్దముడియం మండలానికి చెందిన కేసీ ఓబులేసు ఎంపికయ్యారు. ఈ సదస్సులో విద్యాభివృద్ధిలో క్రాఫ్ట్ స్కిల్స్ వినియోగంపై కేంద్ర నిర్వాహకులు శిక్షణ ఇవ్వనున్నారు.




జాతీయస్థాయి శిక్షణ సదస్సుకు ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయులు వీరే

రోళ్లమడుగులో గజరాజుల బీభత్సం

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : రాజంపేట మండలంలోని అటవీ ప్రాంతమైన రోళ్లమడుగు ఎగువపల్లెలో మంగళవారం అర్ధరాత్రి గజరాజులు బీభత్సం సృష్టించాయి. పంట పొలాల్లో ప్రవేశించిన ఏనుగుల గుంపు చేతికందే దశలో ఉన్న వరిపంటను ఇష్టారాజ్యంగా తొక్కేశాయి. మామిడి, మునగచెట్లను పెరికివేశాయి. అరటి పిలకలను ధ్వంసం చేశాయి. బాధిత రైతు రామచంద్రయ్య తెలిపిన మేరకు వివరాలు.. ఎగువపల్లె రైతు రామచంద్రయ్య కోతకు వచ్చిన వరిపంటను అడవి పందుల నుంచి కాపాడుకోవడానికి మంగళవారం రాత్రి పొలం లోనే పడుకొన్నారు. అర్ధరాత్రి దాటిన అనంతరం ఒక్కసారిగా ఏనుగుల ఘీంకారం వినిపించడంతో ఉలిక్కిపడి నిద్ర లేచారు. చిన్నాపెద్దా కలసి దాదాపు పది ఏనుగల గుంపు పొలాల్లో ప్రవేశించడంతో దిక్కుతోచక వాటిని అదిలించడానికి ప్రయత్నించారు. అవి ఒక్కసారిగా మీదకు రావడంతో ప్రాణభయంతో గ్రామంలోకి పరుగులు తీశారు. పొలాల్లో ప్రవేశించిన ఏనుగులు వరి పంటను తొక్కి నాశనం చేశాయి. సమీపంలోని మామిడితోటలోకి ప్రవేశించి మామిడిచెట్లను, అక్కడే ఉన్న మునగచెట్లను పెరికేశాయి. అరటితోటలోకి వెళ్లి అరటి పిలకలను తొక్కేశాయి. ఈలోగా గ్రామంలోకి వెళ్లిన రామచంద్రయ్య గ్రామస్థులను పిలుచుకొని వచ్చారు. వారితో పాటు ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టడానికి గస్తీలో ఉన్న అటవీశాఖ వాచర్లు సైతం సహాయంగా వచ్చారు. అందరూ కలసి డప్పులు వాయిస్తూ బాణసంచా పేలుస్తూ వెళ్లడంతో ఏనుగుల గుంపు అడవిలోకి పారిపోయింది. రైతులకు మాత్రం తీరని నష్టం వాటిల్లింది. రామచంద్రయ్యకు చెందిన మామిడిచెట్లతో పాటు 60 సెంట్ల వరిపైరు, ఖదిరప్పకు చెందిన 20 సెంట్ల వరి, వెంకట్రామయ్యకు చెందిన 20 సెంట్ల వరి, రాఘవులు పొలంలో 15 సెంట్లలో నాటిన అరటి తోట దెబ్బతింది. ఎప్పుడూ లేనిది ఈ ప్రాంతంలోకి ఏనుగులు ప్రవేశించడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై అటవీశాఖ రేంజి అధికారి రెడ్డిప్రసాద్‌ను వివరణ కోరగా.. గజరాజులు పొలాల్లో ప్రవేశించి నష్టం కలిగించాయని తెలిపారు. గ్రామస్థులతో కలసి తమ సిబ్బంది వాటిని పారదోలారని చెప్పారు. జరిగిన నష్టంపై అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపి నష్ట పరిహారం ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు.



గజరాజుల తాకిడికి నేలకూలిన మామిడిచెట్టు



వరి పంటను తొక్కేసిన దృశ్యం

పశువైద్య కళాశాలను పరిశీలించిన దిల్లీ బృందం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : పశువైద్య కళాశాలకు చెందిన అధ్యాపకులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా, ఎలా చదువుకుంటున్నారంటూ దిల్లీకి చెందిన భారత వ్యవసాయ పరిశోధనా బృందం స్థానిక పశువైద్య విద్యార్థులను ప్రశ్నించింది. బుధవారం పరిశోధనా బృందానికి చెందిన డాక్టర్ ఏకే గెహ్లాట్, డాక్టర్ రిషేంద్రవర్మ, డాక్టర్ ఏకే సింగ్, డాక్టర్ జీ.వెంకటేశ్వర్లతో కూడిన బృందం కళాశాలలో తనిఖీకి వచ్చింది. విద్యార్థులకు తగిన రీతిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారా, అధ్యాపకుల పనితీరు ఎలా ఉంది అనే విషయాలపై నేరుగా విద్యార్థులతో మమేకమై బృందం సభ్యులు మాట్లాడారు. వసతిగృహాలను సందర్శించి యాజమాన్యం పనితీరు, వసతి ఎలా ఉందనేవాటిపై వారు ఆరా తీశారు. అధ్యాపకులతో విడివిడిగా మాట్లాడారు. అనంతరం కళాశాల ప్రాంగణం కలియ దిరిగారు. కళాశాలలో ఉన్న వసతులు సద్వినియోగం చేసుకోవాలని బృందం సభ్యులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఆనంద్‌కుమార్, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీకి చెందిన డీన్ చంద్రశేఖర్‌రావు, డాక్టర్ సర్జన్‌రావు, ప్రొఫెసర్లు రాంబాబు, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

దళితుల దరిచేరని సంక్షేమ పథకాలు

అధికారులకు వివరించిన పేదలు

సంబేపల్లె, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు దళితులకు చేరడం లేదని సంబేపల్లె మండలంలోని శెట్టిపల్లె గ్రామం ఎగువ, దిగువ దళితవాడల ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నారు. బుధవారం రాత్రి అధికారులు ఆ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించే పక్కాగృహాలు, పింఛన్లు, మరుగుదొడ్లు, రోడ్లు వంటివి తమ గ్రామానికి అందడం లేదని వారు పల్లె నిద్ర కార్యక్రమానికి వచ్చిన అధికారులకు గ్రామస్థులు తమ గోడు తెలుపుకొన్నారు. స్పందించిన అధికారులు రోడ్లు, మరుగుదొడ్లు, పక్కాగృహాలు, పింఛన్లు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రంగయ్య, ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దార్ చంద్రమ్మ, ఏపీవో హేమలత, ఇరిగేషన్ ఏఈ రాజన్నతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




ఎగువ దళితవాడలో పల్లె నిద్ర కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

పల్లెల్లో సమస్యల అధ్యయనం

పడమటికోన(చిన్నమండెం), న్యూస్‌టుడే : కలెక్టరు ఆదేశాల మేరకు చిన్నమండెం మండలంలో బుధవారం రాత్రి రెండు గ్రామాల్లో అధికారులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను ఏకరవు పెట్టారు. పశు సంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు జయకుమార్ ఆధ్వర్యంలో పడమటికోన గ్రామం నడిగడ్డపల్లెమాలపల్లె, తహసీల్దారు మల్లికార్జున ఆధ్వర్యంలో దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. మొదట నడిగడ్డమాలపల్లె వీధుల్లో అధికారుల బృందం పర్యటించింది. ప్రజలు తమకు నీటి సమస్య ఉందని, వీధి దీపాలు వెలగడం లేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. అన్ని వీధులు తిరిగిన తర్వాత నడిగడ్డపల్లె పాఠశాలలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఎంపీడీవో జీవీ రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి గుణశేఖరపిళ్లై, సర్పంచి జయమ్మలు గ్రామసభలో మాట్లాడారు. వీరికి ప్రజలు పలు సమస్యలను తెలిపారు. గ్రామంలోని నీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరగా ట్యాంకరు ద్వారా పంపిణీకి అనుమతి ఇచ్చారు. గ్రామ మొట్టుకోన చెరువును పునరుద్ధరిస్తే ఈ ప్రాంతంలో నీటి సమస్యతో పాటు వ్యవసాయ బోర్లకు నీటి కొరత ఉండదని, ఆ చెరువును బాగు చేయాలని నడిగడ్డపల్లె రైతులు జేడీకి వివరించి వినతిపత్రం అందించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రియాజ్ వలీ, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ రామక్రిష్ణ, ఈవోపీఆర్డీ పద్మావతమ్మ, పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, పుల్లారెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కురవపల్లెలో : మండలంలోని దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో పల్లె నిద్ర కార్యక్రమం తహసీల్దారు మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట గ్రామ వీధుల్లో పర్యటించారు. ప్రజలు పలు సమస్యలను నివేదించారు. చినుకుపడితే మా గ్రామంలో కరెంటు ఉండదని, స్తంభాల సమస్య ఉందని తెలిపారు. మురుగు కాలవలు శుభ్రం చేయకపోవడంతో వర్షపునీరు వారం రోజులుగా నిల్వ ఉంటోందని వాపోయారు. అనంతరం పాఠశాలలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ప్రజలు పలు సమస్యలను వివరించగా సమస్యలన్నీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున, రెడ్డెన్న తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





నడిగడ్డమాలపల్లెలో నీరు పడని బోరును పరిశీలిస్తున్న జేడీ జయకుమార్, అధికారులు.. నడిగడ్డపల్లె పాఠశాలలో ప్రజలతో సమస్యలపై చర్చిస్తున్న అధికారులు

రైలు కింద పడి యువకుడు మృతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప- కనుమలోపల్లె మార్గమధ్యంలో రైలుకింద పడి యువకుడు మృతి చెందినట్లు కడప రైల్వేపోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . కడప ప్రకాష్‌నగర్‌కు చెందిన వీరాంజినేయులు (22) బుధవారం రైలు కింద పడి మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు రైల్వేపోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. అతని వద్ద ఉన్న ఆనవాళ్ల ఆధారంగా మృతుడు ప్రకాష్‌నగర్ వాసి అని తెలిసింది. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వేపోలీసులు చెప్పారు.

'వాగు' దారులు.. వానొస్తే వెళ్లలేరు వాహనదారులు



వర్షం పడిందంటే చాలు నగరంలోని రహదారులు నదులను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కోటిరెడ్డి సర్కిల్, బస్టాండు- అప్సర కూడలి మార్గంలో భారీగా నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు మూడు రోజులు పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాన నీరు ఎటూ వెళ్లడానికి అవకాశం లేకపోవడమే ఇందుకు కారణం. వర్షం కురిసిన ప్రతిసారీ ఇవే అవస్థలే. అయినా పాలకులు పట్టించుకోరు. అధికారులు కూడా మరిచిపోయారు. మురుగు నీటి పారుదల కోసం రూ.కోట్లు ధారపోస్తున్నా ఎక్కడి నీరు అక్కడే నిలుస్తూ ప్రణాళికా లోపాన్ని కళ్లకు కడుతోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు మేల్కొంటేనే తమ కష్టాలు తీరేదని నగర ప్రజలు పేర్కొంటున్నారు. - చిత్రాలు : శ్రీనివాస పట్నాయక్

రూ.150 కోట్ల ఆదాయం ఆర్జనే లక్ష్యం



వేంపల్లెలో డీఎం, సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్ఎం చెంగల్ రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ నష్టాల్లో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను లాభాల బాటలో నడిపించేలా ఈ ఏడాది రూ.150 కోట్ల ఆదాయం ఆర్జించాలన్నదే తమ లక్ష్యమని ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం కార్మికులు, ప్రయాణికులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో పార్శిల్ సర్వీస్ సేవలను జిల్లా పరిధిలోని పలు డిపోల్లో ఆరంభించామని ఆయన పేర్కొన్నారు. బస్సు వెనుకభాగంలో ఉన్న డిక్కీల్లో సరకులను రవాణా చేసుకునేందుకు వ్యాపారులకు కిలోమీటరు చొప్పున ధర నిర్ణయించి అద్దెకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి బస్సుకు జీపీఎస్ సిస్టమ్‌ను ఏర్పాటుచేశామని..బస్సు ఎక్కడ ఉందో సులువుగా గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు. వనితా కుటుంబకార్డు కూడా అందజేస్తున్నామన్నారు. శబరిమలైకు ప్రత్యేక బస్సు సర్వీసులు కేటాయిస్తామని, టికెట్ బుకింగ్ విధానం కూడా ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అలాగే కడప - విజయవాడకు అమరావతి బస్సు నడపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి డిపోలో పాశ్చాత్య తరహా మరుగుదొడ్లను ఏర్పాటుచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ సేవలు సక్రమంగా అందుతున్నాయా లేవా అని ప్రయాణికులను అడిగి ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

కడప ఆర్టీసీ రీజియన్‌కు రూ.10 కోట్ల నష్టం

వేంపల్లె : కడప రీజియన్ పరిధిలో అక్రమ వాహనాలు, లక్ష్యం మేరకు ప్రయాణికులు రాని కారణంగా రీజియన్‌కు రూ.10 కోట్ల నష్టం వచ్చిందని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ చంగల్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన వేంపల్లె ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను తనిఖీచేశారు. ఇక్కడ ప్రయాణికులకు ఉన్న వసతులు తదితరాల గురించి డీఎం అజ్మతుల్లా, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రనాయక్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రీజియన్‌కు ఇటీవల 35 కొత్త బస్సులు వచ్చాయని, త్వరలో మరో 20 బస్సులు వస్తాయన్నారు. కడప - రాజంపేట మార్గంలో త్వరలో రెండు అల్ట్రా డీలక్స్, కొన్ని తెలుగు వెలుగు బస్సులు అదనంగా నడుపుతామని తెలియజేశారు. కొన్ని గ్రామీణ మార్గాల్లో కిలోమీటరుకు రూ.36 ఆదాయం రావాల్సి ఉండగా కేవలం రూ.12 వస్తోందని, అలాంటి మార్గాల్లో బస్సు సర్వీసులను రద్దుచేశామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి ప్రధాన మార్గాల్లో అదనపు సర్వీసులు నడుపుతున్నామని చెప్పారు. జిల్లాకు సంబంధించి పార్శిళ్ల ద్వారా ఏడాదికి రూ.4 కోట్ల ఆదాయం పొందాలని లక్ష్యం నిర్దేశించుకున్నామన్నారు. కడప జిల్లా నుంచి బెంగళూరుకు వెళ్లేవారి సంఖ్య అధికంగా ఉందని, జిల్లా నుంచి కొత్తగా 22 బస్సు సర్వీసులను నడిపేందుకు కర్నాటక రవాణా సంస్థతో అగ్రిమెంటు చేసుకునేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలోని పది డిపో కేంద్రాలతో పాటు వేంపల్లె, ఎర్రగుంట్ల, పోరుమామిళ్ల, గాలివీడు తదితర బస్సుస్టేషన్లలో ఉన్న స్థలాలను వ్యాపారులకు టెండర్ల ద్వారా త్వరలో అద్దెకు ఇస్తామని తెలిపారు. రాయచోటి మార్గంలో ప్రయాణికులు చేతులు ఎత్తుతున్నా కొందరు డ్రైవర్లు బస్సులు నిలపడంలేదని తమకు ఫిర్యాదులు అందాయని, ఈ విషయమై విచారించి సదరు డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె స్టేషన్ మేనేజర్లు రాజశేఖర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'డీఈవో పరిధి' ఉపాధ్యాయుల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

కడప విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ కార్యాలయాలలో అటు రాజకీయంగా, ఇటు ఉన్నతాధికారుల ప్రోద్భలంతో ఏ పని అయినా చేసుకు పోవచ్చు అన్నదానికి ఉదాహరణగా బుధవారం జిల్లా విద్యాశాఖలో జరిగిన ఓ సంఘటన తీవ్ర చర్చనీయాంశమవుతోంది. డీఈవో పూల్ పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయుల పోస్టింగులు ఎలా కేటాయిస్తారు, కౌన్సెలింగ్ చివరి రోజున ఉద్దేశ పూర్వకంగా గైర్హాజరు అయిన వారికి ఎక్కడెక్కడ పోస్టింగులు ఇస్తారన్న విషయమై ఆ శాఖావర్గాలు, ఉపాధ్యాయ వర్గం కొద్దిరోజులుగా ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. డీఈవోపూల్‌లోకి వెళ్లేందుకు గైర్హాజరు పర్వం నడుస్తున్న క్రమంలో ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో పోటీకి నిలబడి పరాజయం పాలైన, ఓ సంఘం రాష్ట్ర నాయకుడి సోదరి తమ పలుకుబడి ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా గైర్హాజరు కావడంతోనే వివాదం మొదలైందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తరువాత విద్యాశాఖలోని ఓ ఉన్నతాధికారి అనుచరుడిగా, ఓ ప్రధాన ఉపాధ్యాయ సంఘంలో డీఈవో కార్యాలయంలో ఏ పని కావాలన్నా చక్కబెడతారన్న ప్రాధాన్యం సంతరించుకున్న మరో నాయకుడు సైతం తమ బంధు వర్గంలోని ఓ ఉపాధ్యాయురాలిని ఉద్దేశ పూర్వకంగా డీఈవో పూల్‌లోకి వెళ్లేందుకే ప్రక్రియ నడిపించారని విమర్శలు వినవచ్చాయి. ఈ నేపథ్యంలో డీఈవో పూల్‌లోని ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారన్న సమాచారంతో అక్కడికి హాజరైతే 12, 14. 5 హెచ్‌ఆర్‌ఏ స్థానాలకు పోస్టింగ్ ఇస్తారన్న కారణంగా మరోమారు కొంతమంది ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం గమనార్హం. ఆయా ఉపాధ్యాయులను నాయకులు, ఉన్నతాధికారి ప్రభావం మేరకు వారి వారి ఇళ్లకు దగ్గరగా పాఠశాలల్లో విధుల్లోకి చేర్చుకునే వరకూ ఈ వ్యవహారం నడుస్తుందని చెప్పుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారి శైలజను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా డీఈవో పూల్ పరిధిలోని ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌లో పలువురు ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు గైర్హాజరయ్యారన్నారు. వారికి తామే పోస్టింగ్ లు ఎంపిక చేసి ఆర్డర్లు సిద్ధం చేస్తామని తెలిపారు.

114 మందికి కౌన్సెలింగ్

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం డీఈవోపూల్ పరిధిలోని ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్జీటీలు 43 మంది, భాషా పండితులు హిందీ 13 మంది, తెలుగు 23 మంది, స్కూల్ అసిస్టెంట్ సోషియల్ ఏడుగురు, బయలాజికల్ సైన్స్ 5 మంది, గణితం ఒకరు, పీఈటీలు 22 మంది మొత్తంగా 114 మంది ఉపాధ్యాయులకు ప్రక్రియ కొనసాగింది. జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పాలెం నారాయణ, జాఫర్ సాధిక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వెలిదండ్ల చెరువులో నిమజ్జనం చేసిన గణనాథుడి విగ్రహాలు ఇలా..

జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసినా లింగాల ప్రాంతంలో మాత్రం సరైన వర్షం లేక కుంటలు, చెరువుల్లోకి చుక్క నీరు చేరలేదు. గణపతి విగ్రహాలను నిమజ్జనానికి తెచ్చి నీళ్లు లేని చెరువుల్లో ఉంచి వెళ్లిపోతున్నారు. ఎండకు ఎండుతున్న స్వామి విగ్రహాలను చూసి ప్రజలు వరుణుడు కరుణించాలని కోరుతున్నారు.

లింగాల, న్యూస్‌టుడే.